www.prajavinikidi.com
RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం    తెలుగు దినపత్రిక

సంపుటి - 2    సంచిక -156    శనివారం17 ఆగష్టు 2024    ఎడిటర్ : మారేపల్లి అశోక్    పేజిలు -6 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా వినికిడి
తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
8978701613,70306545

# పెట్టుబడులకు ఫాక్స్‌కాన్ సానుకూలత

**రాహుల్‌గాంధీ, సీఎం రేవంత్‌తో ఫాక్స్‌కాన్ చైర్మన్ భేటీ**

**అరగంట పాటు వివిధ అంశాలపై చర్చ**

**ఫోర్త్ సిటీ ఏర్పాటుపై సుదీర్ఘ చర్చ**

**పెట్టుబడులు పెట్టేందుకు ఫాక్స్‌కాన్ సానుకూలత**




.న్యూఢిల్లీ,ఆగస్టు 16 ప్రజావినికిడి,: సీఎం రేవంత్‌రెడ్డి ఎక్కిడికి వెళ్లినా తెలంగాణకు పెట్టుబడులు రప్పించడమే లక్ష్యం గా అడుగులు వేస్తున్నారు. ఈ విషయంలో ఆయన సక్సెస్ అవుతున్నారు కూడా. రెండు రోజుల పర్యటన లో భాగంగా ఢిల్లీకి వెళ్లిన ముఖ్యమంత్రి రేవంత్‌తో ఫాక్స్‌కాన్ చైర్మన్ మిస్టర్ యంగ్ లియు భేటీ అయ్యారు. దాదాపు అరగంట పాటు వివిధ అంశాలపై చర్చించారు. అనంతరం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీతోనూ సమావేశమయ్యారాయన. తెలంగాణలో నాలుగో సిటీని ఏర్పాటు చేస్తున్నారు సీఎం రేవంత్‌రెడ్డి. ఇప్పటికే హైదరాబాద్, సికింద్రాబా ద్, సైబరాబాద్ ఉండగా, ముచెర్లలో నాలుగో సిటీకి ప్లాన్ చేస్తున్నారు. అక్కడ స్పోర్ట్స్ మాత్రమే కాకుండా ఐటీ, హెల్త్ విభాగాలను రప్పించేందుకు ప్రణాళికలు రచించారు. అమెరికా, కొరియా టూర్‌లో కొత్త సిటీ గురించి రేవంత్ టీమ్ చెప్పడం, తాను పర్యటనకు వస్తామన్నారు అక్కడి వ్యాపారవేత్తలు. రెండురోజుల టూర్‌లో భాగంగా ఢిల్లీకి వెళ్లారు సీఎం రేవంత్‌రెడ్డి. ఈ క్రమంలో ఆయనతో ఫాక్స్‌కాన్ చైర్మన్ మిస్టర్ యంగ్ లియు సమావేశమయ్యారు. ఫోర్త్ సిటీ ఏర్పాటు గురించి ఆయనకు వివరించారు



## ఎస్ఎస్ఎల్వీ-డీ3 ప్రయోగం విజయవంతం

శ్రీహరికోటఆగస్టు 16 ప్రజావినికిడి,:
భారత అంతరిక్ష పరిశోధన సంస్థ.. ఇస్రో మరో ఘనత సాధించింది. శ్రీహరికోట షార్ నుంచి రాకెట్ నింగిలోకి దూసుకెళ్లింది. ఇవాళ ఉదయం సరిగ్గా 9 గంటల 17 నిమిషాలకునిప్పులు చిమ్ముతూ అంతరిక్షంలోకి వెళ్లింది. 17 నిమిషాల పాటు సాగిన ఈ ప్రయోగం సక్సెస్ కావడంతో శాస్త్రవేత్తలకు శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. కాగా.. 175 కిలోల ఈవోఎస్-08 ఉపగ్రహాన్ని కక్ష్యలోకి ప్రవేశపెట్టినట్లు ఇస్రో ఛైర్మన్ ప్రకటించారు. పర్యావరణం, ప్రకృతి విపత్తులను పర్యవేక్షణ టార్గెట్ గా సైంటిస్టులు ఈ మిషన్ ను ప్రవేశపెట్టారు. ఈ ఎస్ఎస్ఎల్వీ-డీ3 రాకెట్ బరువు 119 టన్నులు, ఎత్తు 34 మీటర్లు, వెడల్పు 2 మీటర్లుగా ఉన్నాయి. భూ ఉపరితలం నుంచి 475 కిలోమీటర్ల ఎత్తున శాటిలైట్‌ని కక్ష్యలోకి ప్రవేశపెట్టేలా డిజైన్ చేశారు. ఈవోఎస్-08 శాటిలైట్ బరువు 175.5 కిలోలు. ఇక ఈ శాటిలైట్‌లో మూడు పే లోడ్స్‌ని ఇస్రో శాస్త్రవేత్తలు అమర్చారు. అవి ఎలక్ట్రో ఆప్టికల్ ఇన్‌ఫ్రారెడ్ , పేలోడ్ మిడ్-వేవ్, లాంగ్ వేవ్ ఇన్‌ఫ్రా-రెడ్‌లు.. ఇవి భూమికి సంబంధించిన చిత్రాలను క్యాప్చర్ చేస్తుంది. అలాగే ఇవి తీసిన పిక్స్ ని పరిశీలించి వాతావరణం పరిస్థితులు, విపత్తులపై అధ్యయనం నిర్వహిస్తారు. ఈ ఉపగ్రహం ఏడాది పాటు సేవలను అందజేయనుంది.

## బీజేపీలో బీఆర్ఎస్ విలీనం..



**తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు**

**కేసీఆర్ కు గవర్నర్, కేటీఆర్ కు కేంద్ర మంత్రి పదవులు: రేవంత్ రెడ్డి**

**అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా హరీశ్ రావును నియమిస్తారన్న రేవంత్**

**కవితకు బెయిల్ కూడా వస్తుందని వ్యాఖ్య**

2లో.



## రేవంత్ కు బండి రివర్స్ పంచ్

**మీ పార్టీలోనే బీఆర్ఎస్**

# అదే నిజమైతే రాజీనామా చేస్తా..

**విరుచుకుపడ్డ కేటీ రామారావు**

**మీ నియోజకవర్గానికే వెళ్దాం**

**సీఎం రేవంత్‌కు కేటీఆర్ సవాల్**

**సెక్యూరిటీ లేకుండా బయటకు రండి**

**ప్రజలే మిమ్మల్ని ఫుట్ బాల్ ఆడతారు**

**30శాతం రుణ మాఫీ చేసి వంద శాతం అంటారా?**

**ఇంత పచ్చి మోసం, దగా చేయడం మీకే చెల్లింది**

**తెలంగాణ భవన్‌లో మీడియా మీట్..**

2లో.




## ఎమ్మెల్సీలుగా అలీఖాన్, కోదండరామ్ ప్రమాణ స్వీకారం



హైదరాబాద్ఆగస్టు 16 ప్రజావినికిడి,:
ఎమ్మెల్సీలుగా అలీఖాన్, కోదండరామ్ ప్రమాణం స్వీకారం చేశారు.. . వారితో మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రమాణం చేయించారు.. గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా అలీఖాన్, కోదండరామ్ నియమితులైన విషయం తెలిసిందే .. ఈ కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , పొన్నం ప్రభాకర్ , సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి ఎమ్మెల్సీలు మహేష్ కుమార్ గౌడ్ , విప్ బిర్లా ఐలయ్య , ఎమ్ యస్ ప్రభాకర్ రావు , లేజిస్లేచర్ సెక్రెటరీ డా' నరసింహా చార్యులు , తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఆర్ఎస్‌కు విధివిధానాలు

హైదరాబాద్:ఆగస్టు 16 ప్రజావినికిడి,:
రాష్ట్రంలో అనుమతిలేని, చట్టవిరుద్ధమైన లేఅవుట్లు, పాట్ల క్రమబద్ధీకరణ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం విధి, విధానాలను ప్రకటించింది. ఈ మేరకు పురపాలక పరిపాలన, పట్టణాభివృ ద్ధి శాఖ ప్రధాన కార్యదర్శి తాజాగా ఉత్తర్వులు జారీ చేశారు. 2020 ఆగష్టు 26వ తేదీ కంటే ముందు రిజిస్టర్ చేసుకున్న లే ఔట్‌లకు మా త్రమే ఎల్ఆర్ఎస్ (లే ఔట్ రెగ్యులరైజేషన్ స్కీం) వర్తిస్తుందని ప్రభుత్వం ప్రకటించింది. 2020 అక్టోబర్ 15వ తేదీలోపు స్వీకరించిన దరఖాస్తులను మాత్రమే పరిగణనలోకి తీసుకుంటామని ప్రభుత్వం స్పష్టం చేసింది. 2020 సంవత్సరంలో జారీ చేసిన జీఓ 131, జీఓ 135 ప్రకారం రాష్ట్రంలోని అక్రమ లేఔట్‌లు, ప్లాట్ల క్రమబద్ధీకరణకు ప్రభుత్వం ఈ నియమ, నిబంధనలను రూపొందించింది. ఎల్ఆర్ఎస్ పై మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు, నగరాభివృద్ధి సంస్థలు, జిల్లా కలెక్టర్‌ల కార్యాలయాల్లో హెల్ప్ డెస్క్‌లను ఏర్పాటు చేసినట్లు ప్రభుత్వం వెల్లడించింది. దీనికి సంబంధించి నియమ నిబంధనలు 2020లో విడుదల అయినప్పటికీ ఈ ఏడాది జనవరిలో దరఖాస్తుల పరిశీలన మొదలైందని,అందులో భాగంగా



ఇప్పటివరకు దాదాపుగా 4,28,832 దరఖాస్తుల ను పరిశీలించినట్టు ప్రభుత్వం తెలిపింది. అం దులో 60,213 దరఖాస్తులు ఆమోదం పొందాయని, దీంతో రూ.96.60 కోట్లు వసూలు అయినట్లు పురపాలకశాఖ ప్రధాన కార్యదర్శి తెలిపారు. దరఖాస్తులకు సంబంధించి దాదాపు 75 శాతం మంది పూర్తి వివరాలు సమర్పించలేదని పేర్కొన్నారు. కొన్ని దరఖాస్తుల్లో తగిన డాక్యుమెంట్లు లేవని దరఖాస్తుదారులకు ఇప్పటికే తెలియజేశామని, వాటిని అప్‌లోడ్ చేయడం కుదరకపోగా సకాలంలో పరిశీలన చేయలేకపోయామని ప్రధాన కార్యదర్శి చెప్పారు. డాక్యుమెంట్లు అందజేసేందుకు దరఖాస్తుదారులకు అవకాశం కల్పించామని ఆయన ఆ ఉత్తర్వుల్లో స్పష్టంచేశారు. సేల్ డీడ్, ఈసీ, మార్కెట్ విలువ సర్టిఫికెట్, లే ఔట్ కాపీలను అప్‌లోడ్ చేయవచ్చని ఆయన అ ఉత్తర్వుల్లో సూచించారు. దరఖాస్తుదారులు తమ మొబైల్ నంబర్, చిరునామాను ఇతర వివరాల కోసం ఓటిపి ఉపయోగించుకొని ఎడిట్ చేసుకోవచ్చని ఆయన సూచించారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులకు ఏవైనా సందేహాలుంటే హెల్ప్ డెస్క్‌లను సందర్శించి పరిష్కరించుకోవాలని ఆయన సూచించారు.

## వైద్యులపై దాడుల విషయంలో కేంద్రం కీలక నిర్ణయం

**ఎఫ్ఐఆర్ నమోదు చేసే అధికారాన్ని హెచ్ఓడీలకు**

2లో.

# అదే నిజమైతే రాజీనామా చేస్తా..

హైదరాబాద్ ఆగస్టు 16 ప్రజావినికిడి,: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రుణమాఫీ పైన సీఎం రేవంత్ రెడ్డికి సవాల్ విసిరారు. తెలంగాణ భవన్ లో కేటీఆర్, ఇతర సీనియర్ పార్టీ నేతలు నిర్వహించిన ప్రెస్ మీట్ లో ఆయన మాట్లాడుతూ%ొ"% మీరు చేసిన రుణమాఫీ నిజమైతే%ొ"%మీ నియోజకవర్గం కొడంగల్ కు మీడియాతో కలిసి వెళ్దామన్నారు. రుణమాఫీపై ఆయన చెప్పింది నిజమని, 100 శాతం రుణమాఫీ అయిందని రైతులు చెబితే తాను పదవికి రాజీనామా చేసి, రాజకీయాలు వదిలేస్తానని సవాల్ చేశారు. ఏదైనా ఒక్క రైతు వేదికలో 100 శాతం రుణమాఫీ అయినట్లు చెప్పించగలరా? అని ప్రశ్నించారు. . సీఎంకు దమ్ముంటే తన సవాల్ ను స్వీకరించాలని ఛాలెంజ్ చేస్తున్నానన్నారు.ప్రతి నియోజకవర్గంలో బీఆర్ఎస్ నాయకులు తిరిగి%ొ"%. ఎంతమందికి రుణమాఫీ అయిందో వెలికి తీస్తారన్నారు. రైతు రుణమాఫీ పేరుతో మోసం చేశారని ఆరోపించారు. రుణమాఫీని గత ఏడాది డిసెంబర్ 9 నుంచి ఆగస్ట్ 15 వరకు జాప్యం చేశారన్నారు. రుణమాఫీకి సంబంధించి బ్యాంకులకు 9 నెలల వడ్డీని ఎవరు కడతారో చెప్పాలని నిలదీశారు. 22.37 లక్షల మంది రైతులకు%ొ"% రూ.17,934 కోట్ల రుణమాఫీ మాత్రమే చేశారన్నారు. రుణమాఫీ 40 శాతం మాత్రమే అయిందన్నారు. అరవై శాతం మందికి రుణమాఫీ ఎగ్గొట్టారన్నారు. రుణమాఫీలో అనేక కోతలు పెట్టారన్నారు. సీఎం అంటే కటింగ్ మాస్టర్‌లా తయారయ్యాడని ఎద్దేవా చేశారు. రుణమాఫీకి సవాలక్ష కొర్రీలు పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎన్నికలకు ముందు రుణమాఫీకి కొర్రీలు చెప్పని కాంగ్రెస్ ఇప్పుడు మాత్రం ఎన్నో కొర్రీలు పెడుతోందన్నారు. రూ.2 లక్షల రుణమాఫీ మోసం%ొ"% కేసీఆర్‌పై ద్వేషం%ొ"% ఇదే ఈ ప్రభుత్వం తీరు అన్నారు. రుణమాఫీ, ఉద్యోగాలు, ఆడపడుచులకు తులం బంగారం, నెలకు రూ.2500, విద్యార్థులకు రూ.5 లక్షల భరోసా కార్డు, జాబ్ క్యాలెండర్, దళితులకు రూ.12 లక్షలు, ఆటో అన్నలకు ఏడాదికి రూ.12 వేలు, రైతు కూలీలకు నెలకు రూ.1000 ఇలా అన్నింటా మోసమే చేశారన్నారు.ఏకకాలంలో రుణమాఫీ అని ఎవరైనా మూడుసార్లు ప్రకటన చేస్తారా? ఏదో పాత గోడకు కొత్త సున్నం అన్నట్లుగా ఉందని ఎద్దేవా చేశారు. ఏకకాలంలో అంటే ఒకేసారి చేయాలి%ొ"% ఒకేసారి ప్రకటన ఇవ్వాలన్నారు. అయినా ముఖ్యమంత్రికి పాత గోడకు కొత్త సున్నం వేసిన అనుభవం ఉన్నట్లుగా ఉందని సెటైర్ వేశారు. రేవంత్ రెడ్డి అడ్డమైన ఫీట్లు చూసి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ వారు కూడా ఈ మోసాలను చూసి ఆశ్చర్యపోతున్నారన్నారు.

# రేవంత్ కు బండి రివర్స్ పంచ్

హైదరాబాద్ ఆగస్టు 16 ప్రజావినికిడి,: కేంద్రమంత్రి, బీజేపీ నేత బండి సంజయ్ సీఎం రేవంత్ రెడ్డికి రివర్స్ పంచ్ వేశారు. త్వరలో కాంగ్రెస్ పార్టీలో బీఆర్ఎస్ విలీనమవుతుందని, కేసీఆర్‌కు ఏఐసీసీ, కేటీఆర్‌కు పీసీసీ, కవితకు రాజ్యసభ సీటు రావడం ఖాయమని బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ బీజేపీలో విలీనమవుతుందని, కవితకు బెయిల్ వస్తుందన్న సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు బండి సంజయ్ ఈ విధంగా కౌంటర్ ఇచ్చారు. ఈ మేరకు ఆయన ఢిల్లీ నుంచి ఒక ప్రకటన విడుదల చేశారు.ఆమ్ ఆద్మీ పార్టీని విలీనం చేసుకుంటేనే ఆ పార్టీ నేత మనీశ్ సిసోడియాకు బెయిల్ వచ్చిందా ? అని ఎద్దేవా చేశారు. సీఎం పదవిలో ఉండి రాజకీయ లబ్ధి కోసం గౌరవ న్యాయస్థానంపై బురదజల్లి కోర్టుల ప్రతిష్ఠను దిగజార్చడం సరికాదన్నారు. బీజేపీని బద్నాం చేసేందుకు కాంగ్రెస్ నేతలు దిగజారి



మాట్లాడుతున్నారని విమర్శించారు.పొత్తు పెట్టుకొని పదవులు పంచుకున్న చరిత్ర కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకే ఉందని గుర్తు చేశారు. ఇందులో బీజేపీకి ఏం సంబంధమో చెప్పాలన్నారు. బీఆర్ఎస్‌ను విలీనం చేస్తే బెయిల్ వస్తుందనడం మూర?త్వమే అన్నారు. కవితకు బెయిల్ విషయంలో కావాలని బీజేపీపై దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్ కేసుల్లో కేసీఆర్, కేటీఆర్‌లను ఎందుకు అరెస్ట్ చేయలేదు ? అని నిలదీశారు. బీఆర్ఎస్ పార్టీ ముగిసిన అధ్యాయం అన్నారు. ప్రజలు ఛీత్కరించుకున్న పార్టీతో పొత్తు పెట్టుకోవాల్సిన ఖర్మ తమకు లేదన్నారు.
బీఆర్ఎస్‌ను విలీనం చేసుకోవాలని కాంగ్రెస్ తహతహలాడుతోందన్నారు. పథకం ప్రకారమే ఆ పార్టీ ఎమ్మెల్యేలను కాంగ్రెస్‌లో చేర్చుకుంటున్నారని ఆరోపించారు. రాజ్యసభ ఎన్నికలు వస్తున్నాయని%ొ"% కాంగ్రెస్ ఉబలాటం చూస్తుంటే కవితను రాజ్యసభకు పంపినా ఆశ్చర్యం లేదని ఎద్దేవా చేశారు. ఆ పార్టీల తీరు "నేను కొట్టినట్లు చేస్తా%ొ"% నువ్వు ఏడ్చినట్లు చెయ్" అన్నట్లుగా ఉందన్నారు. రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే బీఆర్ఎస్ హయాంలో కాళేశ్వరం సహా అనేక అంశాల్లో జరిగిన కోట్లాది రూపాయల అవినీతి, అక్రమాలను వెలికితీసి కేసీఆర్, కేటీఆర్‌లను జైలుకు పంపించాలన్నారు.

# బీజేపీలో బీఆర్ఎస్ విలీనం..

హైదరాబాద్ ఆగస్టు 16 ప్రజావినికిడి,: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బిఆర్ఎస్ పై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన నేడు మీడియాతో మాట్లాడుతూ త్వరలోనే బీజేపీలో బీఆర్ఎస్ విలీనమవుతుందని చెప్పారు. కేసీఆర్ కు గవర్నర్ పదవి, కేటీఆర్ కు కేంద్ర మంత్రి పదవిని బీజేపీ ఇస్తుందని తెలిపారు. అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా హరీశ్ రావు నియమితులవుతారని చెప్పారు. లిక్కర్ స్కామ్ లో ఉన్న కవితకు బెయిల్ కూడా వస్తుందని విలీనంలో భాగంగా ఆమెను రాజ్యసభకు పంపుతారని అన్నారు. ఇప్పుడు తన వ్యాఖ్యలను బీఆర్ఎస్ నేతలు ఖండించినా అది ఎప్పటికైనా విలీనం తథ్యమన్నారు.. అదేవిధంగా బీఆర్ఎస్ రాజ్యసభ ఎంపీలు బీజేపీలో విలీనమయ్యే అవకాశం ఉందని రేవంత్ వ్యాఖ్యానించారు. అలాగే ఫాక్స్ కాన్ సంస్థ ప్రతినిధులు హైదరాబాద్ రానునట్లు చెప్పారు రేవంత్. ఇక ఖర్గే అపాయింట్ మెంట్ కోరామని, ఆయనను కలుస్తామని తెలిపారు.. ఇక రైతు రుణమాఫీ కి 5 వేల కోట్ల రిజర్వ్ నిధులు ఉంచామన్నారు. రుణమాఫీ కాని వారు కలెక్టరేట్ కి వెళ్లి ఫిర్యాదు చేయాలని సూచించారు. ఒకే కుటుంబంలో వారికి 2 లక్షలకు పైగా రుణం ఉంటే వారిని ఒక యూనిట్ గా పరిగణించి 2 లక్షల వరకు రుణమాఫీ చేస్తామని వివరించారు.. తన మార్క్ ఉండాలనే ఆగస్టు 15 వరకు రుణమాఫీ తేదీ ప్రకటించామన్నారు.. కేంద్ర బడ్జెట్ పై రేవంత్ మాట్లాడుతూ, తెలంగాణ ఒక్క పైసా కూడా రాలేదని మండి పడ్డారు.
అంతకు ముందు . సీఎం ఇవాళ కాంగ్రెస్ సీనియర్ నేత అభిషేక్ మను సింఘ్వీ కలిశారు. రాష్ట్రం నుంచి ఆయన రాజ్యసభకు వెళ్లనున్న సంగతి తెలిసిందే. తెలంగాణ నుంచి రాజ్యసభకు అవకాశం కల్పించడం గౌరవంగా భావిస్తున్నానని సందర్భంగా అభిషేక్ మను సింఘ్వీ తెలిపారు.
సీఎం ఒకటి రెండు రోజులపాటు ఢిల్లీలో ఉండే అవకాశం ఉంది. పార్టీలో తాజా పరిణామాలు, కొత్త పీసీసీ చీఫ్, మంత్రివర్గ విస్తరణ, నామినేటెడ్ పదవులపై పార్టీ అగ్రనేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్‌గాంధీ, కేసీ వేణుగోపాల్‌లతో చర్చించనున్నారు. మరోవైపు రైతు రుణమాఫీ అంశాన్ని రాహుల్ గాంధీకి రేవంత్ వివరించనున్నారు. వరంగల్‌లో జరిగే రైతు కృతజ్ఞత సభకు రాహుల్ గాంధీని సీఎం ఆహ్వానించనున్నారు. రాజీవ్ గాంధీ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి సోనియాను ఆహ్వానించనున్నట్లు సమాచారం..

# పెట్టుబడులకు ఫాక్స్‌కాన్ సానుకూలత

(మొదటి పేజి తరువాయి)

ఈ విషయంలో మీ విజన్ అద్భుతంగా ఉందన్నారు యంగ్. హైదరాబాద్‌లో పెట్టుబడులు పెట్టేందుకు సానుకూలత వ్యక్తంచేశారు. ఇండస్ట్రీస్, సర్వీస్ సెక్టార్ల విస్తరణకు అపారమైన అవకాశాలు ఉండడంతో త్వరలో హైదరాబాద్‌ను సందర్శిస్తామన్నారు. సీఎం రేవంత్‌రెడ్డితో సమావేశం తర్వాత ఫాక్స్‌కాన్ ఛైర్మన్ యంగ్ లియు, కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీతో భేటీ అయ్యారు. ఇరువురు మధ్య పెట్టుబడుల అంశం ప్రస్తావనకు వచ్చింది. దీనిపై రాహుల్ ట్వీట్ చేశారు. యంగ్‌ని కలవడం చాలా ఆనందంగా ఉందని, సాంకేతిక ఆవిష్కరణలపై తాము చర్చలు జరిపామన్నారు. ఫాక్స్‌కాన్ కంపెనీ ఇప్పటికే తెలంగాణలో పెట్టుబడులు పెట్టింది. 1200 కోట్ల రూపాయలతో రంగారెడ్డి జిల్లా కొంగర కొలాన్‌లో ప్లాంట్ నెలకొల్పింది. ప్లాంట్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. మరో నెల లేదా రెండు నెలల్లో ఎలక్ట్రానిక్స్ పరికరాల ఉత్పత్తులను ప్రారంభించేందుకు సిద్ధమవుతోంది. దీనిద్వారా తొలి ఏడాదిలో 25వేల మంది ఉపాది అవకాశాలు వస్తాయని పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి.

## వైద్యులపై దాడుల విషయంలో

# కేంద్రం కీలక నిర్ణయం

## ఎఫ్ఐఆర్ నమోదు చేసే అధికారాన్ని హెచ్ఓడీలకు

హైదరాబాద్ ఆగస్టు 16 ప్రజావినికిడి,: వైద్యులపై, వైద్య సిబ్బందిపై దాడులు, ఇతర ఘటనల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వైద్యులు, ఇతర సిబ్బందిపై దాడి జరిగితే హెచ్ఓడీ వెంటనే స్పందించాలని కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ ఆదేశించింది. ఘటనపై ఎఫ్ఐఆర్ నమోదు చేసే అధికారం హెచ్ఓడీకి అప్పగించింది. దాడి జరిగిన 6 గంటల్లోపు ఎఫ్ఐఆర్




నమోదు చేయాలని తన ఆ పేర్కొంది. విధి నిర్వహణలో ఉన్న డాక్టర్లు, ఇతర వైద్య ఆరోగ్య సిబ్బందిపై దాడులను ఉపేక్షించేది లేదని కేంద్రం స్పష్టం చేసింది. కోల్ కతాలోని ఆర్జీ కర్ ఆసుపత్రిలో ట్రైనీ డాక్టర్ పై హత్యాచారం ఘటన నేపథ్యంలో... తమ భద్రతకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ డాక్టర్లు దేశవ్యాప్తంగా ఉద్యమిస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో, కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ డైరెక్టర్ జనరల్ డాక్టర్ అతుల్ గోయల్ స్పందించారు. రోగులు, వారి బంధువులు డాక్టర్లపైనా, ఇతర వైద్య సిబ్బందిపైనా భౌతిక దాడులు చేస్తుండడం, అసభ్యకరంగా తిట్టడం వంటి ఘటనలు దేశవ్యాప్తంగా చోటుచేసుకుంటున్నాయని, ఈ నేపథ్యంలో కేంద్రం ఎఫ్ఐఆర్ నమోదు చేసే అధికారాన్ని హెచ్ఓడీలకు అప్పగించిందని గోయల్ వివరించారు. ఈ మేరకు దేశంలోని అన్ని మెడికల్ కాలేజీలు, ఆసుపత్రులకు ఆదేశాలు జారీ చేశామని తెలిపారు.

## ఎస్ఎస్ఎల్వీ-డీ3 ప్రయోగం

# విజయవంతం

(మొదటి పేజి తరువాయి)

విపత్తు నిర్వహణలో ఈ సమాచారం ఉపయోగపడుతుందని ఇస్రో తెలిపింది. అంతేకాదు, ఇది %ూాూాం% ప్రాజెక్ట్‌కు అవకాశాలను తీసుకొస్తుందని, సరికొత్త మిషన్లకు శ్రీకారం చుడుతుందని ఇస్రో చెబుతోంది. పీఎస్ఎల్వీ ప్రయోగాలకు ఎక్కు సమయం, ఖర్చు కూడా అధికమే. కానీ, ఎస్-ఎస్ఎల్వీ చాలా ప్రత్యేకమైనది. తక్కువ ఖర్చు, సమయం, పరిమిత మానవవనరుల సాయంతో కేవలం 72 గంటల వ్యవధిలో ప్రయోగానికి సిద్ధం చేయవచ్చు. ఇది ఇస్రో వాణిజ్య ప్రయోగాలను మరింత రెట్టింపు చేయగలదని భావిస్తున్నారు. దీనివల్ల ప్రపంచ అంతరిక్ష వాణిజ్యంలో ఇండియా వాటా పెరుగుదలకు తోడ్పడుతుంది. కాగా, 2022లో తొలిసారిగా నిర్వహించిన ఎస్ఎస్ఎల్వీ ప్రయోగం విఫలమైంది. ఈ నేపథ్యంలో ఈ సమస్యల తెలుసుకొని 2023లో మరో ప్రయోగం నిర్వహించి సక్సెస్ అయింది.

## ఆడపడుచులను అగౌరవపరిచే

# సంస్కృతి కాదు మాది

## మాజీ మంత్రి కేటీఆర్ వివరణ

హైదరాబాద్,ఆగస్టు 16 ప్రజావినికిడి,: కేటీఆర్ మహిళలపై చేసిన కామెంట్స్ తీవ్ర దుమారం రేపుతున్నాయి. చివరకు ఆయన దిష్టిబొమ్మలను తగులబెట్టే దాకా వెళ్లింది. మహిళా సంఘాలు కూడా తీవ్రంగా మండిపడుతున్నాయి. ఆర్టీసీ బస్సులలో తెలంగాణ మహిళలు కుట్లు, అల్లికలు, నిత్యావసరాలు అమ్ముకుంటే తప్పేమిటని కాంగ్రెస్ మంత్రి సీతక్క చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ అవన్నీ అమ్ముకుంటే ఫర్వాలేదు..వాళ్లు ఎలాంటి బ్రేక్ డ్యాన్సులు చేసినా ఫర్వాలేదు..కానీ బస్సుల్లో టిక్కెట్ కొనుక్కుని సీట్లు దొరకక అల్లాడుతున్న జనాలను పట్టించుకోవడం లేదని అన్నారు. తాను కేవలం బస్సుల సంఖ్యను పెంచాలనే ఉద్దేశ్యంతో ఈ వ్యాఖ్యలు చేశానని మాజీ మంత్రి కేటీఆర్



అన్నారు. తెలంగాణ మహిళా కమిషన్ కేటీఆర్ వ్యాఖ్యలను సుమోటోగా తీసుకుంది.తక్షణమే విచారణ జరిపించాలని మహిళా కమిషన్ ను ఆదేశించింది. దీనిపై మంత్రి సీతక్క సైతం కేటీఆర్ పై ఘాటుగానే స్పందించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు అందిస్తున్న ఉచిత బస్సు ప్రయాణం విజయవంతంగా కొనసాగుతోందని ..అది చూసి బీఆర్ఎస్ నేతలు ఓర్వలేక పోతున్నారని కేటీఆర్ పై రివర్స్ కౌంటర్ ఇచ్చారు. కేటీఆర్ తాను చేసిన వ్యాఖ్యలపై స్పందించారు. తాను ఉద్దేశ పూర్వకంగా మహిళలపై అలాంటి కామెంట్స్ చేయలేదని..తనకు, తమ పార్టీకి మహిళలంటే ఎంతో గౌరవముందని అన్నారు. అనవసరంగా దీనిని ప్రతిపక్షాలు రాద్ధాంతం చేస్తున్నాయని అన్నారు.కించపరిచే ఉద్దేశం లేదుఒక వేళ తాను చేసిన వ్యాఖ్యలకు ఎవరికైనా మనస్తాపం కలిగివుంటే క్షమించమని కోరుకుంటున్నానని అన్నారు. తనకు అక్కచెల్లెళ్లను కించపరిచే ఉద్దేశం ఎప్పుడూ లేదని అన్నారు. కావాలనే కాంగ్రెస్ మంత్రులు దీనిని పెద్దగా చేసి రాజకీయం నడుపుతున్నారని అన్నారు. ఇలాంటి చీఫ్ ట్రిక్స్ వలన నష్టపోయేది కాంగ్రెస్ పార్టీయే అని అన్నారు. తమ ప్రభుత్వ హయాంలో మహిళల సంక్షేమం కోసం ఎన్నో పథకాలను తీసుకొచ్చామని అన్నారు. పెద్ద మనసుతో తెలంగాణ మహిళలు అర్థం చేసుకుంటారని..ఆ నమ్మకం తనకు ఉందని కేటీఆర్ అంటున్నారు.

# హైదరాబాద్ నగరంలో పలుచోట్ల భారీ వర్షం

## మరో రెండ్రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం



హైదరాబాద్ ఆగస్టు 16 ప్రజావినికిడి,: బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావంతో హైదరాబాద్ నగరంలో పలుచోట్ల భారీ వర్షం కురుస్తుంది. మరో రెండు గంటల పాటు భారీ వర్షం కురుస్తుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. జూబ్లీహిల్స్, ఫిల్మ్ నగర్, బంజారా హిల్స్, మాధాపూర్, హైటెక్స్ సిటీ, పంజాగుట్ట, అమీర్ పేట్ పలు ప్రాంతాలలో వాన కురుస్తుంది. గత మూడు నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు నగరవాసులు ఉక్కిరిబిక్కిరి అవుతుండగా వర్షం కాస్త ఊరటనిచ్చింది. భారీ వానతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. రుతుపవనాల ప్రభావంతో రానున్న రెండు రోజుల పాటు హైదరాబాద్‌లో పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. మరికొన్ని చోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం వెల్లడించింది.ఆగస్టు 17 వరకు రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. ఈ నేపథ్యంలో పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ ప్రకటించారు. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, పెద్దపల్లి, భూపాలపల్లి, సంగారెడ్డి, మెదక్, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నిజామాబాద్, జగిత్యాల, సిరిసిల్ల, కరీంనగర్, జనగామ, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్, సూర్యాపేట, మహబూబ్, వరంగల్, సూర్యపేట, హనుమకొండ, మేడ్చల్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. గురువారం రాత్రి 9 గంటల వరకు సికింద్రాబాద్‌లోని పాటిగడ్డలో అత్యధికంగా 74.8 మి.మీ, బన్సీలాల్‌పేటలో 73.0 మి.మీ వర్షం కురిసింది. వర్షపాతం నమోదైనట్లు తెలంగాణ డెవలప్‌మెంట్ ప్లానింగ్ సొసైటీ (టీజీడీపీఎస్) అధికారులు వెల్లడించారు. ముషీరాబాద్‌లో 73, రామచంద్రాపురంలో 68.5, కూకట్‌పల్లిలో 64.8 మి.మీ. వర్షపాతం నమోదైంది. జిల్లాల విషయానికి వస్తే సంగారెడ్డి జిల్లాలో అత్యధికంగా 93.5 మిల్లీమీటర్లు, నాగర్ కర్నూల్ జిల్లాలో 87 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో అధికారులు హెల్ప్‌లైన్‌ను ఏర్పాటు చేశారు. ఏవైనా సమస్యలు ఉంటే, దయచేసి 040-21111111 లేదా 9000113667కు కాల్ చేయండి.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
శనివారం17 ఆగష్టు 2024

# గంగు ఉపేంద్ర శర్మ దంపతులను సత్కరించిన పోచంపల్లి రమణారావు..



ప్రజావినికిడి,(ఎల్బీనగర్):ఆగస్ట్16,
తెలంగాణ అర్చక సమాఖ్య రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గంగు రజిత ఉపేంద్ర శర్మ సెస్ట్ ఆఫ్ ది ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ బ్రాహ్మణ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు పోచంపల్లి రమణారావు వారి దంపతులను సత్కరించి వారికి నమస్కరించి వారి యొక్క దివ్య ఆశీస్సులను స్వీకరించినారు.వాళ్ళు ఇలాగే నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో సంతోషంగా ఉండాలని ఆయన మనస్ఫూర్తిగా కోరుకున్నారు.అలాగే పుట్టినరోజు జరుపుకుంటున్నటువంటి బ్రాహ్మణ సేవా సంఘం,అర్చక వర్గాల నాయకుడు ఉపేంద్ర శర్మ పుట్టినరోజు శుభాకాంక్షలు సందర్భంగా బ్రాహ్మణులు అందరి తరపున రమణారావు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా ఉమ్మడి అధ్యక్షులు విష్ణుదాస్ గోపాలరావు,వరంగల్ జిల్లా బ్రాహ్మణ సేవా సమితి నాయకులు పెండ్యం రాఘవరావు, అర్చకులు బ్రాహ్మణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ద

# స్టాఫ్ నర్స్ పై దాడి చేసిన మహిళ అరెస్ట్..

## షాద్ నగర్ పోలీసుల వెల్లడి..




ప్రజావినికిడి,(షాద్ నగర్):
షాద్ నగర్ ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రిలో స్టాఫ్ నర్స్ దాసరి ఆశపై దాడి చేసిన సంఘటనలో స్థానిక పోలీసులు సదరు మహిళలు అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు పోలీసులు తెలిపారు. పట్టణానికి చెందిన నీలం అలియాస్ రేణిగుంట భార్గవి ఈ దాడికి పాల్పడినట్టు పోలీసులు నిర్ధారించారు.కుక్క కాటుకు సంబంధించిన వ్యాక్సిన్ వేయమని అడగగా స్టాఫ్ నర్స్ దానికి సంబంధించిన పిస్క్రిప్షన్ ఇవ్వాలని కోరింది. మొదటి డోసు వేయించుకున్న అనంతరం రెండవ డోస్ కోసం వచ్చిన నీలం మొదటి రోజు ప్రెస్క్రిప్షన్ మాత్రం వెంట తీసుకురాలేదు. దానిని చూపాలని స్టాఫ్ నర్స్ కోరగా ఆమె విచక్షణారహితంగా దాడి చేసినట్టు ఫిర్యాదుదారురాలు స్టాఫ్ నర్స్ దాసరి ఆశ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నట్టు తెలిపారు. నిందితురాలు దాడి చేస్తుంటే తోటి సిబ్బంది కాపాడారని నీలంపై కేసు నమోదు చేసి శుక్రవారం కోర్టులో హాజరు పరిచినట్లు తెలిపారు.


# భారీవర్షానికి ప్రహారి గోడ కూలింది..



ప్రజావినికిడి,(అంబర్పేట ): హైదరాబాద్ అంబర్పేట తులసి రామ్ నగర్(లంక)లో అర్ధరాత్రి కురిసిన వర్షానికి ప్రహారి గోడ కూలింది.ఎలాంటి నష్టం జరుగక పోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ప్రభుత్వ అధికారులు విచ్చేసి తక్షణమే స్పందించాలని బస్తీ వాసులు కోరారు.

# పెద్దమ్మ తల్లి సేవలో శ్రీరాములు అందెల..

## ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలి: శ్రీరాములు అందెల..



ప్రజావినికిడి,(మహేశ్వరం):
మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల్ లోని నాగులదోన గ్రామంలో ( ఎన్ డి తండా) శ్రీశ్రీశ్రీ పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ,ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని మన ధర్మాన్ని ఎప్పటికప్పుడు కాపాడుతూనే ఉండాలని అన్నారు. గ్రామంలో నూతన దేవాలయం నిర్మించుకోవడం సంతోషకరం అన్నారు. పెద్దమ్మ తల్లి ఆశీస్సులు నాగులదోన గ్రామస్తులకు ఎల్లప్పుడూ ఉండాలని కోరారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులందరూ కలిసి శ్రీరాములు ని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిరిజన మోర్చా అధికార ప్రతినిధి దేశ్య నాయక్,రాష్ట్ర నాయకులు పంతు నాయక్,జిల్లా గిరిజన మోర్చా ఉపాధ్యక్షులు హనుమంతు నాయక్, సీనియర్ నాయకులు నర్ల శ్రీనివాస్ యాదవ్, మండల బీజేవైఎం అధ్యక్షులు వనంపల్లి శ్రవణ్,కృష్ణా నాయక్, ప్రసాద్ నాయక్,లక్ష్మణ్ నాయక్,రవి నాయక్, రాజు నాయక్,బిజెపి, బిజెవైఎం నాయకులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# మహిళలకు కేటీఆర్ బేషరతుగా క్షమాపణ చెప్పాలి..

## టిపిసిసి రాష్ట్ర ఆదివాసి గిరిజన వైస్ చైర్మన్ కే.గాంధీ నాయక్ డిమాండ్..



ప్రజావినికిడి,(ఎల్బీనగర్):ఆగస్ట్16,
మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీమంత్రి కల్వకుంట్ల తారక రామారావు వెంటనే క్షమాపణ చెప్పాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ఆదివాసి గిరిజన వైస్ చైర్మన్ గాంధీ డిమాండ్ చేశారు.ఉచిత బస్సు ప్రయాణం పై మహిళలను అవహేళన చేస్తూ కేటీఆర్ అనుచిత వ్యాఖ్యలు చేశారని రాష్ట్రవ్యాప్తంగా షెడ్యూల్ తెగల సెల్ ఆధ్వర్యంలో తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.మహిళలకు కేటీఆర్ క్షమాపణ చెప్పాలని హెచ్చరించారు. కల్వకుంట్ల తారకరామారావు వ్యాఖ్యలను సుమోటాగా తీసుకొని కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.కల్వకుంట్ల తారక రామారావుకు అధికారం పోయినా తన అహంకారం తగ్గలేదని ఎనిమిది నెలలుగా పేద ప్రజలకు ఇచ్చిన హామీల అమలు కోసం పనిచేస్తున్న కాంగ్రెస్ ఇచ్చిన మాట ప్రకారం రైతులకు మూడు దఫాలుగా రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేసిందని మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో పాటు 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ప్రతి ఇంటికి 200 యూనిట్లు కరెంటు ఫ్రీ ఇస్తున్నామని మహిళల సాధికారతే లక్ష్యంగా మా ప్రభుత్వం పని చేస్తుందని గాంధీ నాయక్ అన్నారు. కేటీఆర్ వ్యాఖ్యలు మహిళా లోకానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కల్వకుంట్ల తారకరామారావు కనుక మహిళ లోకానికి క్షమాపణ చెప్పకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కొనవలసి వస్తుందని హెచ్చరించారు.రాష్ట్ర ఆదివాసి గిరిజన వైస్ చైర్మన్ గాంధీ నాయక్ ఈ విషయంపై తీవ్రంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ నాయకులు చందు నాయక్,రాష్ట్ర కార్యదర్శి ఎం శ్రీనివాస్ నాయక్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శంకర్ నాయక్, భాస్కర్ నాయక్,సురేష్ నాయక్,కుమార్ నాయక్,తిరుపతి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఆడపడుచులకు కేటీఆర్ క్షమాపణలు చెప్పాలి..

**కేటీఆర్‌పై కేసు నమోదు చెయ్యాలి..**

**షాద్ నగర్ కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు నాగమణి..**

**షాద్ నగర్ లో కేటీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం..**

**మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు దిష్టిబొమ్మకు మహిళల చెప్పు దెబ్బలు..**





ప్రజావినికిడి,(షాద్ నగర్):
మహిళలు ఆర్టీసీ బస్సుల్లో బ్రేక్ డ్యాన్సులు,రికార్డింగ్ డ్యాన్సులు చేసుకోవచ్చని కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు జుగుప్సాకరంగా ఉన్నాయని షాద్ నగర్ కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు నాగమణి తదితరులు విమర్శించారు.కేటీఆర్ వ్యాఖ్యల్ని తీవ్రంగా ఖండిస్తూ రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణ చౌరస్తాలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా దిష్టిబొమ్మను మహిళలు చెప్పులతో కొట్టారు.పట్టణ అధ్యక్షుడు చెన్నయ్య ఆధ్వర్యంలో మహిళా నాయకురాలు నాగమణి పలువురు మహిళలతో పాటు పిసిసి సభ్యులు మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్,పట్టణ అధ్యక్షుడు కుంకొల్ల చెన్నయ్య,అగనూరు బస్సు బాలరాజ్ గౌడ్ యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందేమోహన్ తదితరులు ఈ ఆందోళనకు హాజరయ్యారు.కేటీఆర్ తక్షణమే మహిళలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని వేర్వేరు ప్రకటనల్లో డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఆడవాళ్లు బస్సుల్లో కుట్లు,అల్లికలు చేసుకుంటే తప్పేంటి?సమయం వృథా చేయకుండా పనిచేసుకోవడం తప్పా? అని నాగమణి ప్రశ్నించారు.కేటీఆర్‌పై కేంద్ర,రాష్ట్ర మహిళా కమిషన్లు కేసులు నమోదు చేయాలని ఆమె కోరారు.కేటీఆర్ దురహంకారంతో మాట్లాడుతున్నారని పలువురు కాంగ్రెస్ నాయకులు సైతం విమర్శించారు.ఈ కార్యక్రమంలో రాజేష్ గౌడ్,వర్ష,లక్ష్మణ్ గౌడ్, శ్రీదేవి,వాసు,మన్నే రవి తదితరులు పాల్గొన్నారు.

# పరిధి దాటి వైద్యం చేయొద్దు..

**ఆర్ఎంపీలకు ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్" హెచ్చరిక..**

**డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ విజయలక్ష్మి, తదితర ఆర్ఎంపీలతో సమావేశం..**

**కొత్తూరు అబార్షన్ ఘటనపై ఎమ్మెల్యే సీరియస్..**




ప్రజావినికిడి,(షాద్ నగర్):
ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా తమ పరిధి దాటి గ్రామీణ వైద్యులు (ఆర్ఎంపి) వైద్యం చేయకూడదని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్థానిక ప్రైవేట్ ఆర్ఎంపి వైద్యులకు హెచ్చరించారు. కొత్తూరులో గిరిజన మైనర్ బాలిక అబార్షన్ సంఘటన నేపథ్యంలో షాద్ నగర్ డివిజన్ వైద్య ఆరోగ్యశాఖ జిల్లా ఉప అధికారిని డాక్టర్ విజయలక్ష్మి తోపాటు స్థానిక ఆర్.ఎం.పి వైద్యులను కొందరిని పిలిపించి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు.ఆర్ఎంపీ వైద్యులు ప్రభుత్వ నిబంధనలను అనుసరించి పేద ప్రజలకు గ్రామీణ స్థాయిలో వైద్యం అందించాలన్నారు. కానీ కొందరి చర్యల వల్ల ఆర్ఎంపీలు కూడా అభాసుపాలు కావాల్సి వస్తుందని ఇది క్షేమకరం కాదని పేర్కొన్నారు.కొత్తూరు ఘటనలో ఓ గిరిజన మైనర్ బాలికను నిబంధనలకు విరుద్ధంగా అబార్షన్ చేయడం లాంటి సంఘటనలు సభ్య సమాజానికి తలవంపుగా ఉన్నాయని ఈ సందర్భంగా వారికి సూచించారు.గ్రామాల్లో కొంతమంది ఆర్ఎంపి వైద్యులు తమ ఇష్టానుసారంగా వైద్యాన్ని అందిస్తున్నారని దీనివల్ల పేద ప్రజలు అమాయకులు ఎందరో ఆర్థికంగా,శారీరకంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.అన్ క్వాలిఫైడ్ లు పరిధి దాటి వైద్యం చేయకూడదని సూచించారు.ఒక వ్యవహారంలో ఓ ఆర్ఎంపి వైద్యుడు ఇతర మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రికి రెఫర్ చేశాడని రోగికి చికిత్స అనంతరం 70 వేల రూపాయలు వసూలు చేశారని,ఇది తన దృష్టికి రావడంతో ఇదేమని ప్రశ్నిస్తే 50,000 మాత్రమే ఖర్చయ్యాయని మిగతా 20,000 సదరు ఆర్ఎంపి వైద్యుడికి కమిషన్ అని చెప్పారని ఇలాంటి పద్ధతులు మానుకోవాలని చెప్పారు. రెఫర్ చేసినా ఏదో కొంత నవమాత్రపు ఫీజు తీసుకోవాలి తప్ప ఇలా వేలాది రూపాయలు నిరుపేదల జేబుల నుండీ కొల్లగొట్టడం సరికాదని హెచ్చరించారు.తమ దృష్టికి ఇలాంటి సంఘటనలు వస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.పరిధి దాటి వైద్యం చేస్తే వైద్య ఆరోగ్య శాఖ అధికారులు చూస్తూ ఊరుకోకూడదని డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ విజయలక్ష్మికి ఆదేశాలు జారీ చేశారు. తెలిసి తెలియక అమాయకులు ఎందరో ఇలాంటి బారిన పడుతున్నారని అసలు నియోజకవర్గంలో ఇలాంటి వైద్యం చేస్తున్న వారిపై దృష్టి సారించి వెంటనే చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఆరోగ్య శాఖ అధికారులను కోరారు. కొత్తూరు ఘటనపై కూడా ఆయన ఆగ్రహం వ్యక్తం చేస్తూ ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరించి అబార్షన్ చేసిన వారిపై తీవ్రమైన చర్యలు తీసుకోవాలని చెప్పారు. పేద ప్రజలను వైద్యం పేరిట దోపిడి చేస్తే సహించే ప్రసక్తే లేదని అన్నారు.ఈ సందర్భంగా కొత్తూరు ఘటనకు ఆర్ఎంపీలకు సంబంధం లేదని సదరు ఆర్ఎంపీలు చెప్పుకొచ్చారు.ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాస్ స్థానిక ఆర్ఎంపీలు తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్‌పై కేటీఆర్, హరీశ్ రావు విషం చిమ్ముతున్నారు..

ప్రజావినికిడి,(హైదరాబాద్):
మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఫామ్ హౌస్‌లో కూర్చొని కొత్త వేషంలో ప్రజల్ని ఎలా మోసం చేయాలని ఆలోచిస్తుంటే.. కేటీఆర్,హరీశ్ రావు మాత్రం కాంగ్రెస్‌పై విషం చిమ్ముతున్నారని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ ఏ మంచి పని చేసినా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు హరీశ్ రావు,కేటీఆర్,ఆ పార్టీ నేతలు బరితెగించి మాట్లాడుతున్నారని ఆయన మండిపడ్డారు. ఈ సందర్భంగా గాంధీ భవన్‌లో ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించి వారిపై నిప్పులు చెరిగారు.



### కేటీఆర్.. నీ సంస్కారం ఇదేనా..?

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 8నెలల్లోనే అనేక కార్యక్రమాలు చేస్తుంటే కేటీఆర్, హరీశ్ రావు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారని శ్రీనివాస్ రెడ్డి ధ్వజమెత్తారు. వీరిద్దరూ అధికారం పోయిన ఫ్రస్టేషన్‌లో ఉన్నట్లు అర్థం అవుతోందని ఆయన ఎద్దేవా చేశారు. పదేళ్లపాటు అధికారంలో ఉండి బీఆర్ఎస్ నేతలు తెలంగాణ ప్రజల సొమ్ము దోచుకున్నారని, అపరిచితుడు సినిమాలో ఉండే శిక్షలన్నీ కేసీఆర్ కుటుంబానికి వేయాలని అన్నారు. ఉచిత బస్సు ప్రయాణం చేస్తున్న మహిళలపై రికార్డింగ్ డ్యాన్సులు అంటూ కేటీఆర్ అనుచిత వాఖ్యలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఇదేనా మీ సంస్కారం అంటూ ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు.

### తెలంగాణ దిష్టి చుక్కలు కేటీఆర్, హరీశ్ రావు..

కేటీఆర్,హరీశ్ రావులు సిరిసిల్ల, సిద్ధిపేటలో కాకుండా బయటకు వచ్చి పోటీ చేయాలని శ్రీనివాస్ రెడ్డి సవాల్ విసిరారు. బీఆర్ఎస్ హయాంలో హరీశ్ రావు ఇరిగేషన్ మంత్రిగా అవినీతి ప్రాజెక్టులు కట్టారని ఆయన ఆరోపించారు. మీ పదేళ్ల పాలనలో రూ. 1.30లక్షల కోట్ల అప్పులు చేశారని మండిపడ్డారు. అలాంటి మీరు ఇంకా విమర్శలు చేస్తున్నారని ధ్వజమెత్తారు.మీ విధ్వంసకర పాలన నుంచి రాష్ట్ర ప్రజలకు విముక్తి కలిగిందని అన్నారు.తెలంగాణకు దిష్టి చుక్కలుగా మీరిద్దరూ మిగిలిపోయారని ఎద్దేవా చేశారు. కాగ్నిజెంట్ శంకుస్థాపన ఎలా సాధ్యం అని కేటీఆర్ విమర్శిస్తున్నారు.మా ప్రభుత్వం చిత్తశుద్ధి చూసి పెట్టుబడులు పెట్టేందుకు వారు ముందుకు వచ్చారని ఎమ్మెల్యే చెప్పుకొచ్చారు.మీరు కమీషన్లకు కక్కుర్తి పడుతున్నారని తెలిసి అప్పట్లో వారు వెనకడుగు వేశారని ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు.

### రేవంత్ రెడ్డి సోదరులపై తప్పుడు ప్రచారాలు..

రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరులు పాలన చేస్తున్నారని బీఆర్ఎస్ నేతలు అనడానికి సిగ్గుండాలని ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రేవంత్ రెడ్డి తన సోదరులకు రాజ్యసభ సీటు ఇచ్చారా లేక కాంట్రాక్టులు ఇచ్చారా అంటూ ఆయన ప్రశ్నించారు.అలాంటి పనులు చేయాల్సిన అవసరం సీఎంకు లేదన్నారు.మీ ఎమ్మెల్యేలకు మీ మీదే నమ్మకం లేదని చెప్పుకొచ్చారు.హరీశ్ రావు ప్రతిపక్ష నేత కుర్చీలో కూర్చోవాలని రోజూ హంగామా చేస్తున్నారని,ముక్కు నేలకు రాసినా కల్వకుంట్ల కుటుంబం ఆయనకు ఏ పదవీ ఇవ్వదని ఎద్దేవా చేశారు.కష్టపడే నాయకుడని హరీశ్ రావుకు పేరుందని, దాన్ని కాపాడుకుంటే రాజకీయ భవిష్యత్ ఉంటుందని హితవుపలికారు. తెలంగాణ విధ్వాసానికి ఆయన కూడా కారణమని,తాను చేసిన తప్పులను ఇప్పటికైనా ఆయన సరిదిద్దుకోవాలని ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి హితబోధ చేశారు.

# స్వర్గీయ సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి వర్ధంతి వేడుకలు..




ప్రజావినికిడి,(సైదాబాద్):జీహెచ్ఎంసీ మాజీ ఫ్లోర్ లీడర్ స్వర్గీయ సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి వర్ధంతి వేడుకలు సైదాబాద్ లో ఘనంగా నిర్వహించారు.సైదాబాద్ ప్రధాన రహదారిపై ఉన్న ఆయన విగ్రహానికి వివిధ పార్టీలనాయకులు, కార్యకర్తలు,కుటుంబ సభ్యులు పూలమాలలు వేసిఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డిఆయన సేవలను గుర్తు చేసుకుని, స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో సైదాబాద్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి స్వర్ణలతారెడ్డి,సునీల్ రెడ్డి, సంగీతారెడ్డి,అల్లి శ్రవణ్ కుమార్, రవిశంకర్,సుదర్శన్ రెడ్డి,యాదగిరి గౌడ్,డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పగిళ్ల శ్రీనివాస్ రెడ్డి,లక్ష్మణ్ ఠాకూర్, పరమేశ్ ముదిరాజ్, వెంకటేశ్,రాచకొండరమేశ్,శంకర్,మధు శ్రీరాం,శ్రీ లత తదితరులు పాల్గొన్నారు.

# పురపాలక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దానకిశోర్ ఆకస్మిక తనిఖీలు..

ప్రజావినికిడి,(హైదరాబాద్):
హైదరాబాద్ మహానగరంలోని పలు ప్రాంతాల్లో పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దానకిశోర్ శుక్రవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తొలుత జర్నలిస్టు కాలనీలోని పాలపిట్ట సర్కిల్ పరిసర ప్రాంతాల్లోని రహదారులపై ప్యాచ్ వర్క్స్ పూర్తి చేయకుండా వదిలేసిన గుంతలను పరిశీలించి స్థానిక అధికారులపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.
ఏ పనులు చేపట్టినా.. ఎప్పటికప్పుడు రహదారుల పునరుద్ధరణ పనులు పూర్తి చేయాలని వారికి ఈ సందర్భంగా స్పష్టం చేశారు.అలాగే వాటర్ లాగింగ్ పాయింట్‌ను గుర్తించి సంపు నిర్మించాలని జోనల్ కమిషనర్‌ను ఆదేశించారు.



### అంటు వ్యాధులు ప్రబలే అవకాశం..

వర్షం కాలంలో అంటు వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున.. జీహెచ్ఎంసీ పరిధిలోని.. తరచూ చెత్త వేసే ప్రాంతాలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని సూచించారు. జూబ్లీహిల్స్ రోడ్ నం.45,రోడ్ నం.70, గౌతంనగర్ బస్తీ, దీన్ దయాళ్ నగర్ బస్తీ, ఫిల్మ్ నగర్,పీఈటీ పార్క్ ప్రాంతాల్లో తరచూ చెత్త వేసే ప్రాంతాలు సైతం ఆయన పరిశీలించారు.
అక్కడ విధులు నిర్వహిస్తున్న ఎస్ ఎఫ్ఎ పారిశుద్ధ్య కార్మికులతో ఆయన మాట్లాడారు. అలాగే వారి సమస్యల్ని సైతం ఆయన అడిగి తెలుసుకున్నారు. స్థానికంగా జరుగుతున్న పనులపై వారి నుంచి వివరాలను అడిగి తెలుసుకున్నారు.

### అధికారులకు కీలక ఆదేశాలు..

పారిశుద్ధ్య కార్మికుల హాజరు తదితర వివరాలను పారదర్శకంగా నమోదు చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ఏదైనా సమస్యలుంటే.. ఉన్నతాధికారులకు తెలియజేయాలని వారికి సూచించారు. పని సమయాల్లో కార్మికులు తప్పనిసరిగా యూనిఫాం, హ్యాండ్ గ్లౌజ్ ధరించి.. రక్షణ చర్యలు పాటించాలన్నారు. అలాగే నగరంలో చెత్త ఎక్కువగా ఉత్పన్నమయ్యే ప్రాంతాలపై ప్రధానంగా దృష్టి సారించాలని అధికారులకు ఈ సందర్భంగా దానకిషోర్ సూచించారు. అలాంటి ప్రాంతాల్లో రెండు షిఫ్టులో చెత్త సేకరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

### సంపు పనులు పరిశీలించిన దాన కిషోర్..

అనంతరం.. పలు వాటర్ లాగింగ్ ప్రాంతాల్లో ప్రభుత్వం నిర్మిస్తున్న నీటి నిల్వ సంపుల పనుల్ని ఆయన పరిశీలించారు. వర్షాకాలంలో నగరంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రభుత్వం వాటర్ లాగింగ్ పాయింట్లలో సంపుల నిర్మాణం చేపట్టాలని సంకల్పించింది. మొత్తం 140 వాటర్ లాగింగ్ పాయింట్లు ఉండగా.. ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాలను గుర్తించి అనువైన స్థలంలో ఈ నిర్మాణాలు చేపట్టాలని నిర్ణయించింది.
అందులో భాగంగా ఖైరతాబాద్ జోన్, జూబ్లీహిల్ సర్కిళ్లలో రూ.20 కోట్లతో మొత్తం 11 ప్రాంతాల్లో 10 లక్షల లీటర్ల సామర్థ్యం గల సంపులు నిర్మిస్తారు. వర్షం కురిసే సమయంలో ఈ సంపుల్లో నీటిని సేకరించి.. అనంతరం సమీపంలో ఉన్న నాలాల్లో పంపింగ్ చేసేలా ఏర్పాట్లు చేయనున్నారు. ప్రస్తుతం వీటి పనులు వేగంగా జరుగుతున్నాయి. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతి, ఈఈ విజయ్ కుమార్, జలమండలి జీఎం హరిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తూరులో శ్రీ శ్రీనివాస క్లినిక్ సీజ్ చేసిన

## జిల్లా వైద్యాధికారి డాక్టర్ బి.వెంకటేశ్వరరావు డాక్టర్ వి.విజయలక్ష్మి డిప్యూటీ డిఎంఎం హెచ్ ఓ..



ప్రజావినికిడి,(కొత్తూరు):
కొత్తూరు మండలం శ్రీ శ్రీనివాస క్లినిక్ పెట్టుకున్న బి.హెచ్.ఎమ్.ఎస్ డాక్టర్ వి.రంజిత్ రెండు రోజుల క్రితం గిరిజన మైనర్ బాలికకు అబార్షన్ చేసిన కేసు విషయంలో రంగారెడ్డి జిల్లా వైద్య అధికారి డాక్టర్ బి వెంకటేశ్వరరావు అలాగే షాద్ నగర్ డిప్యూటీ డిమ్.అండ్.హెచ్.ఓ డాక్టర్ వి విజయలక్ష్మి అలాగే జిల్లా టీమ్ మెంబర్స్ కలిసి ఈరోజు మధ్యాహ్నం శ్రీ శ్రీనివాస క్లినిక్ ను సీజ్ చేయడం జరిగింది.డాక్టర్ వి రంజిత్ కు గత రెండు నెలల క్రితం డివిజన్ అధికారి డాక్టర్ విజయలక్ష్మి మీరు ఏదైతే హోమియోపతి డాక్టర్ చదువుకున్నారో అదే ప్రాక్టీస్ చేయాలి అని చెప్పేసి నోటీసు ఇవ్వడం జరిగింది.మీ యొక్క పరిధి దాటి ప్రాక్టీస్ చేయకూడదని నోటీసులో పేర్కొనడం జరిగింది.అయినా కూడా అతని యొక్క పరిధి దాటి గిరిజన మైనర్ బాలికకు అబార్షన్ చేయడం పట్ల ఖండిస్తూ జిల్లా వైద్యాధికారి డాక్టర్ బి వెంకటేశ్వరరావు శ్రీ శ్రీనివాస క్లినిక్ ను సీజ్ చేయడం జరిగింది.డివిజన్లోని అన్ని మండలాల్లో ఆర్ఎంపి వైద్యులు మరియు పిఎంపి వైద్యులు ఇతర ఏ హాస్పటల్ వైద్యాధికారైనా కూడా ఇల్లీగల్ ప్రాక్టీస్ చేసినట్లయితే వారి పై తగు కఠిన చర్యలు తీసుకుని వారిపై క్రిమినల్ కేసులు బుక్ చేయడం జరుగుతుందని తెలిపారు.ఆల్రెడీ రంజిత్ పై పోలీసులు ఎఫ్ఐఆర్ కేసు నమోదు చేసి అతనిని అరెస్టు చేయడం జరిగిందని, ఇంతకుముందే మాకు తెలిసిందని జిల్లా వైద్యాధికారి తెలియజేశారు.గతంలో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందిని టీములుగా ఏర్పాటు చేసి ప్రైవేటు ఆసుపత్రులను ఇన్స్పెక్షన్ చేయించడం జరిగిందని అలాగే ఇప్పుడు కూడా వైద్య సిబ్బందిని టీములు గా ఏర్పాటు చేసి అన్ని ప్రైవేట్ ఆస్పత్రులను, ఆర్ఎంపీ పిఎంపి క్లినిక్లను అలాగే ప్రథమ చికిత్స కేంద్రాలను ఇన్స్పెక్షన్ చేస్తానని జిల్లా వైద్యాధికారి తెలియపరిచారు.ఈ కార్యక్రమంలో జిల్లా మాస్ మీడియా ఆఫీసర్ తిరుపతి రావు జిల్లా హెల్త్ ఎడ్యుకేషన్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ కె శ్రీనివాసులు కొత్తూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ హరికిషన్ హెల్త్ ఎడ్యుకేటర్ జె.శ్రీనివాసులు సిహెచ్ఓ నాగేష్ శ్రీకాంత్ నవాజ్ మరియు ఆశలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేసిన ప్రొఫెసర్ కోదండరాం కి అభినందనలు తెలిపిన

## తెలంగాణ ఉద్యమకారుడు కాకి నరసింహ ముదిరాజ్

ప్రజావినికిడి,(హైదరాబాద్):
ఎమ్మెల్సీగా ప్రమాణస్వీకారం చేసిన ప్రొఫెసర్ కోదండరాం సార్ కి తెలంగాణ ఉద్యమకారుడు కాకి నరసింహ ముదిరాజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ,ముందు ముందు కోదండరాం సార్ మంచి పదవులు చేపట్టాలని బడుగు బలహీన వర్గాలను ఆదుకోవాలని ప్రజా సమస్యలను తెలుసుకొని పరిష్కరించాలని. తెలంగాణ ఉద్యమంలో కీలకంగా వ్యవహరించిన వ్యక్తి కోదండరాం సార్ అని తెలంగాణ ఉద్యమకారులని ఆదుకోవాలని ఉద్యమ సమయంలో ఉద్యమకారులు తెలంగాణ కోసం కొట్లాడి ఎదిరించి పోరాడిన వ్యక్తులని అలాంటి తెలంగాణ ఉద్యమకారుల తరఫున మాట్లాడిన కోదండరాం సార్ అని తెలంగాణ ఉద్యమకారులకు మాట ఇచ్చిన గత ప్రభుత్వం మర్చిపోయిందని ఈ ప్రభుత్వం మాట నిలబెట్టుకుంటుందని తెలంగాణ ఉద్యమకారుల కో కన్వీనర్ కాకి నరసింహ ముదిరాజ్ అన్నారు.



# శ్రీశ్రీ శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374 వ జయంతి ఉత్సవ కమిటీ కన్వీనర్ గా కురెళ్ళ వేములయ్య గౌడ్

ప్రజావినికిడి,(ఎల్బీనగర్):
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఆగస్టు 18న నిర్వహించే శ్రీశ్రీశ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374 వ జయంతి ఉత్సవ కమిటీ కన్వీనర్ గా ఎల్బీనగర్ నియోజకవర్గ చింతలకుంట కు చెందిన అఖిలభారత గౌడ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కురెళ్ళ వేములయ్య గౌడ్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,నా నియామకానికి సహకరించిన తెలంగాణ రాష్ట్రగౌరవ ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి గారికి బీసీ సంక్షేమ శాఖ అలాగే రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ కు,బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్ర వెంకటేశం గౌడ్ కు,బీసీ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ కి,టిపిసిసి రాష్ట్ర ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.గౌడ కుల సంఘం సభ్యులు సర్దార్ సర్వాయి పాపన్న అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని సర్దార్ సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని వేములయ్య గౌడ్ పిలుపునిచ్చారు.



# మున్సిపల్ అధికారులారా కొంచెం ఇక్కడ చూడండి..

## వర్షం పడిందంటే చాలు ఇండ్లలోకి చేరుతున్న నీరు.. షాద్ నగర్ పట్టణ 18 వ వార్డులో ఈ దుస్థితి..

ప్రజావినికిడి,(షాద్ నగర్):షాద్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 18 వ వార్డులో వర్షం పడిందంటే చాలు రోడ్ల పైన నీరు ఉప్పొంగి ఇళ్లలోకి చేరుతూ ఇంట్లో ఉన్నవారు బయటకు రావాలంటేనే కష్టమైన పరిస్థితి ఏర్పడుతుంది. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు మేల్కొని ఈ సమస్య పరిష్కారం దిశగా ఏవైనా చర్యలు తీసుకోవాలని కాలనీ వాసుడైన జంగయ్య కోరుతున్నారు. ప్రతిసారి వర్షం పడినప్పుడల్లా ఇదే పరిస్థితి ఎదురవుతుందని ఈ సమస్య పరిష్కారం దిశగా ఎవరు ఎలాంటి చర్యలు చేపట్టడం లేదని ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు తక్షణమే స్పందించి తగు చర్యలు తీసుకొని మా కాలనీని ఈ సమస్య నుండి దూరం చేస్తారని ఆయన వేడుకుంటున్నారు. ఇలా నీరు రోడ్లపై నిలుస్తూ ఉండడం వల్ల కాలనీవాసుల ఆరోగ్యం పాడవుతుందని తద్వారా దావఖానాల్లో వేల రూపాయలు ఖర్చు చేయవలసిన అవసరం వస్తుందని ఇప్పటికైనా అధికారులు తొందరగా స్పందించి ఈ సమస్యకు ముగింపు పలకాలని కోరుతున్నారు.



Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక



# దేశ వ్యాప్తంగా వైద్యుల నిరసన

## అన్ని రాష్ట్రాల్లో పెద్ద ఎత్తున నిరసనలు - ఆందోళనల్లో పాల్గొన్న వైద్యులు, నర్సులు, మహిళా సంఘాలు

## మమత రాజీనామా చేయాలంటూ బీజేపీ నిరసన ప్రభుత్వం, -పోలీసుల తీరుపై కలకత్తా హైకోర్టు తీవ్ర ఆగ్రహం

## ప్రభుత్వ యంత్రాంగం యొక్క సంపూర్ణ వైఫల్యమంటూ వ్యాఖ్యలు - హత్య కేసులో సీబీఐ దర్యాప్తు ముమ్మరం

కోల్‌కతా,ఆగస్టు 16 ప్రజావినికిడి,: కోల్‌కతా హత్యాచార ఘటన దేశాన్ని కుదిపేస్తోంది. వైద్యురాలి హత్యాచారం తర్వాత నెమ్మదిగా ఆందోళనలు సాగుతున్న తరుణంలో ఒక్కసారిగా అల్లరిమూకలు.. ఆస్పత్రిలోకి ప్రవేశించి ఆధారాలు చెరిపేందుకు ప్రయత్నించడంతో తాజాగా ఈ ఆందోళనలు మరింత ఉధృతం అయ్యాయి. దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో వైద్యులు, నర్సులు, మహిళా సంఘాలు, రాజకీయ పార్టీలు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగాయి. తాజాగా కోల్‌కతా ఆర్‌జీ కర్ ఆస్పత్రి దగ్గర బీజేపీ శ్రేణులు ఆందోళనకు దిగారు. ముఖ్యమంత్రి మమతా బెనర్జీ రాజీనామా చేయాలని పెద్ద ఎత్తున నిరసనకు దిగారు. సీజీఓ కాంప్లెక్స్ వెలుపల ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దీంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి ఆందోళనకారుల్ని అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా పోలీసులకు-బీజేపీ శ్రేణుల మధ్య తీవ్ర తోపులాట చోటుచేసుకుంది.ఇదిలా ఉంటే కోల్‌కతా ఘటనకు నిరసనగా శనివారం ఉదయం 6 గంటల నుంచి దేశవ్యాప్తంగా అన్ని ఆస్పత్రుల్లో వైద్య సేవలను నిలిపివేయనున్నట్లు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) ప్రకటించింది. ఎమర్జెన్సీ వైద్య సేవలకు మాత్రం మినహాయింపు ఉంటుందని తెలిపింది. అత్యవసర సేవలందించే క్యాజువాలిటీలు పని చేస్తాయని ప్రకటనలో పేర్కొంది. కోల్‌కతా వైద్యురాలి హత్యాచార ఘటన భారతీయుల్ని తీవ్రంగా కలిచివేస్తోంది. ఆమె హత్యాచారానికి గురైన తీరు గుండెల్ని పిండేస్తోంది. అత్యంత క్రూరంగా ఆమెపై సామూహిక అత్యాచారానికి పాల్పడినట్లుగా పోస్టుమార్టం రిపోర్టు తేటతెల్లం చేస్తోంది. బాధితురాలు తీవ్రంగా ప్రతిఘటించినట్లుగా కూడా అర్థమవుతోంది. ఆమె చాలా ఘోరంగా హింసకు గురైనట్లుగా ఘటనాస్థలిని బట్టి స్పష్టమవుతోంది. ఇదిలా ఉంటే రాష్ట్ర ప్రభుత్వం విచారణ తాత్సారం చేయడంతో




కోల్‌కతా హైకోర్టు జోక్యం పుచ్చుకుని సీబీఐ దర్యాప్తునకు ఆదేశించింది. ఇక దర్యాప్తు బృందం.. సంఘటనాస్థలిని పరిశీలించి వెళ్లిన కొన్ని నిమిషాల వ్యవధిలోనే అల్లరిమూకలు ఆర్‌జీ కర్ ఆస్పత్రిలోకి ప్రవేశించి ఆధారాలు చెరిపేసే ప్రయత్నం చేశారు. కాగా ఈ కేసులో పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం, ఘటన జరిగిన ఆర్‌జీ కర్ ఆస్పత్రి యాజమాన్యం, పోలీసుల తీరుపై కలకత్తా హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. కోల్‌కతా పోలీసుల వైఫల్యంతో ఈ కేసును ఇప్పటికే సీబీఐకి అప్పగించింది హైకోర్టు. ప్రభుత్వ యాజమాన్యంలో మెడికల్ కాలేజీ, ఆస్పత్రిలో ఆగస్టు 9న లేడీ డాక్టర్ దారుణంగా హత్యకు గురైంది. నైట్ డ్యూటీలో ఉన్న ఆమెపై అత్యాచారం చేసి, చంపేశారు. శుక్రవారం తెల్లవారుజామున కాలేజీ సెమినార్ హాలులో ఆమె మృతదేహం నగ్నంగా కనిపించింది. ఈ కేసులో సంజయ్ రాయ్ అనే నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. అయితే, పోస్టుమార్టం నివేదికలో ఆమె శరీరంలో 150 మిల్లిగ్రాముల వీర్యం దొరకడంతో ఇది సామూహిక అత్యాచారంగా బాధితురాలి తల్లిదండ్రులు హైకోర్టుకి తెలిపారు. ఇదిలా ఉంటే, గురువరాం "రిక్లెయిమ్ ది నైట్" పేరుతో బాధితురాలికి న్యాయం జరగాలని వైద్యులు, మహిళలు పెద్ద ఎత్తున ఆస్పత్రి ముందు నిరసన తెలిపిన సమయంలో, ఓ గుంపు ఆస్పత్రికలోకి ప్రవేశించి విధ్వంసానికి పాల్పడింది. సాక్ష్యాలను నాశనం చేయాలనే ఉద్దేశంలో ఇలా వ్యవహరించారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నారు. తాజాగా ఈ విధ్వంసంపై హైకోర్టు ఘాటు వ్యాఖ్యలు చేసింది. పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం, పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేసింది. "ప్రభుత్వ యంత్రాంగం యొక్క సంపూర్ణ వైఫల్యం" విధ్వంసానికి దారితీసిందని చెప్పింది. రాష్ట్ర పోలీసుల వైద్య సదుపాయాలను, అక్కడ పనిచేస్తున్న వైద్యుల్ని రక్షించలేకపోతే దానిని మూసేయాలంటూ బెంగాల్ ప్రభుత్వంపై విరుచుకుపడింది. ముందస్తు ప్రణాళికతో జరిగిన విధ్వంసంపై మధ్యంతర నివేదిక సమర్పించాలని సీబీఐని హైకోర్టు ఆదేశించింది. విధ్వంసం గురించి రాష్ట్రం తరుపున కోర్టుకు విన్నవిస్తూ.. సుమారు 7000 మంది గుంపు వచ్చిందని, ఆ సంఖ్య అకాస్మత్తుగా పెరిగిందని, తమ దగ్గర వీడియోలు ఉన్నాయని, వారు బారికేడ్లు బద్దలు కొట్టారని, టియర్ గ్యాస్ ప్రయోగించామని, 15 మంది పోలీసులకు గాయాలయ్యాయని చెప్పింది. అయితే, వారి వాదనల్ని విన్న కోర్టు.. పోలీసులకు తెలియకుండా ఈ ఘటన జరిగిందని నమ్మడం చాలా కష్టమని వ్యాఖ్యానించింది. ఇంత అస్థిరమైన అంశంపై ప్రజా నిరసనలకు ఎందుకు అనుమతి ఇచ్చారో చెప్పాలని ప్రధాన న్యాయమూర్తి టీఎస్ శివజ్ఞానం నేతృత్వంలోని ధర్మాసనం డిమాండ్ చేసింది."సాధారణంగా పోలీసులకు ఇంటెలిజెన్స్ వింగ్ ఉంటుంది%ౌ% హనుమాన్ జయంతి రోజున ఇలాంటివి జరిగాయి. 7,000 మంది గుమిగూడితే, పోలీసులకు తెలియదని నమ్మడం కష్టం." అని చెప్పింది. రాష్ట్ర ప్రభుత్వం చెప్పిన వాదనల్ని కోర్టు తీవ్రంగా ఖండించింది. మీరు చర్యలు తీసుకుంటున్నారా..? నివారణ చర్యలు ఏమిటి..? అని కోర్టు ప్రశ్నించింది. బాధితురాలి తరుపున వాదించిన సీనియర్ న్యాయవాది బికాష్ రంజన్ భట్టాచార్య, పోలీసులు నిరసనకారుల వెనక దాక్కున్నారు అని వాదించారు. విధ్వంసం నుంచి క్రైమ్ సీన్‌ని కాపాడలేకపోయారని పోలీసులపై ఆరోపించారు. విధ్వంసానికి పాల్పడిన 9 మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. సంఘటనలకు సంబంధించి అన్ని విషయాలను సీబీఐకి ఇవ్వాలని కోల్‌కతా పోలీసులను కోర్టు ఆదేశించింది. కోల్‌కతాలో ట్రైనీ డాక్టర్‌పై హత్య, అత్యాచారం కేసులో సీబీఐ దర్యాప్తు ప్రారంభించింది. కేసు విచారణలో జాప్యం జరగడంతో విచారణను సీబీఐకి అప్పగించింది.ఈ కేసును దర్యాప్తు చేస్తున్నప్పుడు, సీబీఐ ఆర్ జి కర్ మెడికల్ కాలేజీ మాజీ ప్రిన్సిపాల్‌ను తన పరిధిలోనే ఉంచుకుంది. దర్యాప్తు సంస్థ మాజీ ప్రిన్సిపాల్ సందీప్ ఘోష్‌ను కేసు విషయమై విచారించనుంది. కోల్‌కతా పోలీసుల విచారణలో సందీప్ ఘోష్ ప్రస్తావన కూడా వచ్చింది. మహిళా ట్రైనీ డాక్టర్‌పై అత్యాచారం, హత్య ఘటనపై యావత్ దేశం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ ఘటన పై దేశవ్యాప్తంగా ఆగ్రహం వెల్లువెత్తింది. ఢిల్లీ నుంచి బెంగాల్ వరకు నిరసనలు జరుగుతున్నాయి. కేసును ఎలాగైనా ఛేదించేందుకు సిబిఐ యాక్షన్ మోడ్‌లో ఉంది. ఈ కేసులో ఇప్పటి వరకు 19 మందిని అరెస్టు చేశారు. ఈ క్రూరత్వం జరిగినప్పుడు సందీప్ ఘోష్ ఆర్‌జి కర్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్‌గా ఉన్నారు. నిరసనల తరువాత అతడు వేరే మెడికల్ కాలేజీకి బదిలీ అయ్యారు. ఆర్‌జీ కర్ మెడికల్ కాలేజీ మాజీ ప్రిన్సిపాల్ సందీప్ ఘోష్‌పై గతంలో కూడా అవినీతి ఆరోపణలు వచ్చాయి. కళాశాల మాజీ డిప్యూటీ సూపరింటెండెంట్ అక్తర్ అలీ కూడా సందీప్ ఘోష్‌పై పలు ఆరోపణలు చేశారు. తాను చాలా అవినీతిపరుడని అన్నారు. అతను విద్యార్థులను ఫెయిల్ చేసేవాడు. టెండర్ ఆర్డర్లపై 20శాతం కమీషన్ తీసుకుంటూ మెడికల్ కాలేజీ, హాస్పిటల్‌లో చేసే ప్రతి పనికి ఆర్జీ ట్యాక్స్ ద్వారా డబ్బులు దోచుకునేవారు.ఈ కేసులో బాధితురాలి కుటుంబ సభ్యుల వాంగ్మూలాలను కేంద్ర దర్యాప్తు సంస్థ నమోదు చేసింది. రెండు సిబిఐ బృందాలు గురువారం ఆర్‌జి కర్ ఆసుపత్రికి చేరుకుని నిరసన తెలుపుతున్న విద్యార్థులను, ఆసుపత్రి ప్రిన్సిపాల్ సుహృతా పాల్‌ను విచారించాయి. ఈ కేసులో ఇప్పటి వరకు 15 మంది వాంగ్మూలాలను నమోదు చేసిన సీబీఐ, ఆ వాంగ్మూలాల ఆధారంగా సందీప్ ఘోష్‌ను సీబీఐ విచారించనుంది. ట్రైనీ డాక్టర్‌పై అత్యాచారం చేసి హత్య చేసిన నిందితులను వీలైనంత త్వరగా శిక్షించాలని ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఈరోజు వీధుల్లోకి రానున్నారు. తృణమూల్ కాంగ్రెస్ నేడు బెంగాల్ వీధుల్లోకి రానుంది. వచ్చే ఆదివారం నాటికి దోషులను ఉరి తీయాలని మమత అన్నారు. ఈ మేరకు ఆయన సీబీఐకి అల్టిమేటం ఇచ్చారు.

# సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ కేసు నిందితుడి విడుదల

న్యూఢిల్లీ, ఆగస్టు 16 ప్రజావినికిడి,:

బాలీవుడ్ నటుడు సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ కన్నుమూసి కొన్ని సంవత్సరాలు గడిచాయి. అయితే ఇప్పటికీ అతని మరణాన్ని చాలా మంది జీర్ణించుకోలేకపోతున్నారు. దీనికి తోడు సుశాంత్ ది హత్యా? ఆత్మహత్యా? అన్నది ఇప్పటివరకు సస్పెన్స్ గానే ఉంది. ఒక్కొక్కరు ఒక్కో రకంగా ఈ నటుడి మరణంపై ప్రకటనలు చేస్తున్నారు. తాజాగా సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. హీరో మరణానికి కారణమైన డ్రగ్స్ కేసులో నిందితుడిగా ఉన్న ఆస్ట్రేలియా వ్యక్తిని కోర్టు నిర్దోషిగా ప్రకటించింది. అతను తప్పు చేశాడని చెప్పడానికి సరైన పత్రాలు లేనందున కోర్టు ఈ ఆదేశాలిచ్చింది. సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ జూన్ 2020లో మరణించారు. ముంబైలోని తన ఫ్లాట్‌లో ఆత్మహత్య చేసుకున్నాడు. అయితే ఇది హత్య అని పలువురు ఆరోపించారు. పోలీసులు దీనిని హై




ప్రొఫైల్ కేసుగా పరిగణించారు. సుశాంత్ మరణంలో డ్రగ్స్ పాత్ర కూడా ఉందని పసిగట్టారు. దీంతో ఈ కేసును నార్కోటిక్స్ కంట్రోల్ బోర్డు విచారణ ప్రారంభించింది. ఇందులో బార్టెల్స్ అనే ఆస్ట్రేలియన్ అరెస్టయ్యాడు. 2020 నవంబర్ లో నార్కోటిక్స్ కంట్రోల్ బోర్డ్ బరాటెల్స్ బార్టెల్స్ ను అరెస్టు చేసింది. అయితే కేసును విచారించిన ప్రత్యేక న్యాయమూర్తి మహేశ్ జాధవన్.. బార్టెల్స్ పాత్రకు సంబంధించిన సరైన ఆధరాలు, రికార్డుల లేవని అభిప్రాయపడ్డారు. 'బారాటేల్స్ నేరస్థుడని నిరూపించేందుకు ఎలాంటి ఆధారాలు లేవు, దీంతో వారిని విడుదల చేస్తున్నాం. ఈ ఉత్తర్వు లు సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ కేసుపై ఎలాంటి ప్రభావం చూపవు' అని న్యాయ మూర్తి తీర్పులో పేర్కొన్నారు.ప్రస్తుతం సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ కేసును సీబీఐ విచారిస్తోంది. ఇది హత్యగా అనుమానిస్తున్నారు. జూన్ 13న సుశాంత్ కన్నుమూశారు. ఆత్మహత్య చేసుకున్నారా లేక హత్య చేశారా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కాయ్ పో చె, శుద్ధ్ దేశీ రొమాన్స్, పీకే, ఎం.ఎస్.ధోని: ది అంటోల్డ్ స్టోరీ, రాబ్తా, వెల్కమ్ టు న్యూ యార్క్, కేదార్నాథ్, సోంచిరియా, చిచోరే, డ్రైవ్, దిల్ బెచారా వంటి హిట్ ల్లో నటించాడు సుశాంత్ సింగ్ రాజ్ పుత్. తన ట్యాలెంట్ తో ఇండస్ట్రీలో ఎన్నో కలలు అధిరోహిస్తాడనుకున్న సుశాంత్ అనూహ్యంగా ఈ లోకాన్నే విడిచి పెట్టి వెళ్లిపోయాడు.

# ఏపీకి పొంచి ఉన్న వర్షముప్పు

అమరావతి, ఆగస్టు 16 ప్రజావినికిడి,: వాయువ్య బంగాళాఖాతం, పశ్చిమ బెంగాల్, బంగ్లాదేశ్‌కు ఆనుకుని ఉన్న ప్రాంతాల మీద అల్పపీడనం కొనసాగుతోంది. దీనికి అనుసంధానంగా ఉన్న ఉపరితల ఆవర్తనం సగటు సముద్ర మట్టానికి 4.5 కిమీ ఎత్తు వరకు విస్తరించి, ఎత్తుకు వెళ్లే కొలది నైరుతి దిశగా వంగి ఉన్నది. తదుపరి 2 రోజులలో ఇది ఉత్తర వాయువ్య దిశగా కదిలే అవకాశం ఉంది. గంగ పరివాహక-పశ్చిమ బెంగాల్, బంగ్లాదేశ్‌పై తీవ్ర అల్పపీడన ప్రాంతంగా మారుతుంది. ఉన్న అల్పపీడన ప్రాంత కేంద్రం గుండా సగటు సముద్ర మట్టానికి 0.9 కి.మీ ఎత్తు వరకు విస్తరించి ఉన్నది.ఆగ్నేయ అరేబియా సముద్రం, దానిని ఆనుకుని ఉన్న దక్షిణ కేరళ తీరం మీదుగా ఏర్పడిన ఉపరితల ఆవర్తనం ఇప్పుడు దక్షిణ అంతర్గత కర్ణాటక, పొరుగు ప్రాంతాలపై ఉంది.

# స్నేహ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు




ప్రజావినికిడి,(ఎల్బీనగర్):

వనస్థలిపురం వైదేహి నగర్ లో స్నేహ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు గురువారం నాడు ఎంతో అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా యూనియన్ సభ్యులు మాట్లాడుతూ, స్వతంత్ర సమరయోధుల త్యాగఫలంతో మనకు స్వతంత్రం లభించిందని వారి ఆదర్శాలను ఆచరణలో పెట్టి ముందుకు నడవాలని పిలుపునిచ్చారు. కులమత వర్గ వైశ్యమాలు లేకుండా అందరూ ఐక్యమత్యంతో జీవించాలని కోరారు. దేశభక్తిని పెంచుకొని దేశ భవిష్యత్తుకు అందరూ నడుము బిగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు టి. సూర్యనారాయణ, ప్రెసిడెంట్ వెంకటేశ్వరరావు,వైస్ ప్రెసిడెంట్ ఎస్. శ్రీను, కోశాధికారి కే.సురేష్, ఆర్గనైజర్ దొరబాబు, కోర్ కమిటీ వెంకటేశ్వరరావు, సత్యనారాయణ, వెంకన్న,మెంబర్స్ సాయి వినాయక రావు, సురేష్,తదితరులు పాల్గొన్నారు.

# తుంగభద్ర డ్యామ్ గేటు మరామత్తులు ప్రారంభం

అమరావతి,ఆగస్టు 16 ప్రజావినికిడి,:

కర్ణాటకలోని తుంగభద్ర డ్యామ్‌లో ఇటీవల కొట్టుకుపోయిన 19వ గేటు స్థానంలో తాత్కాలిక గేటు అమర్చేందుకు ఇంజినీరింగ్ నిపుణులు తీవ్రంగా శ్రమిస్తున్నారు. అత్యంత సాహసంతో కూడిన ఈ తాత్కాలిక గేటు ఏర్పాటుపై దేశ వ్యాప్తంగా ఇంజనీరింగ్ నిపుణులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇది సక్సెస్ అయితే.. దేశ ఇంజినీరింగ్ చరిత్రలో అద్భుతఘట్టం ఆవిష్కృతం కాబోతోందని అంటున్నారు. కర్ణాటకలోని తుంగభద్ర డ్యామ్‌లో కొట్టుకుపోయిన 19వ గేటు స్థానంలో తాత్కాలిక గేటు అమర్చేందుకు ఇంజినీరింగ్ నిపుణుల బృందం తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది. ముందుగా.. 75 టన్నుల బరువు ఉన్న ఈ తాత్కాలిక గేటు ఐదు దశల్లో అమర్చేందుకు ప్లాన్ చేశారు. మొదటి దశలో నాలుగు అడుగుల ఎత్తులో మూడు యూనిట్లను ఒకదానికొకటి అతికించి అమర్చనున్నారు. జిందాల్ నుంచి ప్రత్యేకంగా తెప్పించిన రెండు క్రేన్ల సాయంతో 60 అడుగుల వెడల్పు.. 20 అడుగుల ఎత్తులో తాత్కాలిక గేటు అమర్చేందుకు సిద్ధమయ్యారు. దీనికి సంబంధించిన విడివిడి భాగాలను డ్యామ్ దగ్గరకు



తీసుకురాగా.. ప్రత్యేక పూజలు చేసి పనులు ప్రారంభించారు.తాత్కాలిక గేటును అమర్చే క్రమంలో సుమారు 20 అడుగుల నీటిలోకి క్రేన్ ద్వారా నిపుణులను పంపారు. కానీ.. నీటి ప్రవాహం కారణంగా పరిస్థితులు ప్రతికూలంగా మారడంతో పనులు నిలిపివేశారు. అయితే.. ఇంజినీరింగ్ బృందం చేస్తున్న ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురవుతున్నాయి. తుంగభద్ర డ్యామ్ నుంచి 40 వేల క్యూసెక్కుల వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో ఇబ్బందిగా మారింది. ఇక.. తుంగభద్ర డ్యామ్ నుంచి ఇప్పటికే 70 టీఎంసీల నీరు వృథాగా కిందికి వెళ్తోంది.తుంగభద్ర డ్యామ్ దిగువన ఉన్న సుంకేసుల, శ్రీశైలం, నాగార్జునసాగర్, పులిచింతల ప్రాజెక్టులన్నీ ఇప్పటికే నిండిపోవడంతో వందల టీఎంసీల వరద నీరు సముద్రం పాలవుతోంది. దానికి అడ్డుకట్ట వేసే క్రమంలో ఇంజినీరింగ్ నిపుణులు పెద్ద సాహసం చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. వాస్తవానికి.. తుంగభద్ర డ్యామ్‌లో కొట్టుకుపోయిన గేటు స్థానంలో తాత్కాలిక గేటును అమర్చడం చాలెంజింగ్ విషయం. ఎందుకంటే.. భారీ ప్రవాహంలో గేటును అమర్చడం అంత ఈజీ పని కాదు. ఎంతో బరువు ఉన్న ఇనుప గేటును ఫోర్సుగా వెళుతున్న నీటిలో దింపి.. వాటర్ కెమెరాలు.. ఆక్సిజన్ మాస్కులతో కొంతమంది నిపుణులు నీళ్లలోకి దిగి ఆ గేటును దిమ్మమీద అమర్చాల్సి ఉంటుంది.అందుకే.. తుంగభద్ర డ్యామ్ తాత్కాలిక గేటు అమర్చే పనులపై దేశవ్యాప్తంగా ఇంజనీరింగ్ నిపుణులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. తుంగభద్ర డ్యామ్ తాత్కాలిక గేట్లు అమర్చే ప్రక్రియ సక్సెస్ అయితే.. రాబోయే రోజుల్లో భారీ ప్రాజెక్ట్‌ల విషయంలో ఇలాంటి పరిస్థితులు ఎదురైతే ఎలా ముందుకెళ్లవచ్చు అనేది క్లారిటీ వచ్చే అవకాశం ఉంది. ఈ క్రమంలోనే.. తుంగభద్ర డ్యామ్ గేట్ తాత్కాలిక గేటు అమర్చే పనులు సక్సెస్ కావాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటున్నారు.



# మంచిని స్వీకరిస్తా... చెడును వదిలేస్తా

అందాలతార కీర్తి సురేశ్ గతంలో కంటే ఇప్పుడు సోషల్ మీడియాలో ఎక్కువగా యాక్టివ్ గా ఉంటున్నారు. 5.7 మిలియన్ ఫాలోవర్స్ కలిగి ఉన్న కీర్తి సురేశ్ అతి తక్కువ కాలంలోనే స్టార్ హీరోయిన్ గా గుర్తింపు తెచ్చుకున్నారు. తెలుగు, తమిళ భాషల్లో టాప్ హీరోల సరసన నటిస్తూ స్టార్ హీరోయిన్ గా రాణిస్తోంది. తాజాగా సుమన్ కుమార్ దర్శకత్వంలో ఆమె నటించిన కోలీవుడ్ చిత్రం రఘుతాత గురువారం విడుదలయింది. ఈ సందర్భంగా కీర్తి సురేశ్ ..ఎక్స్ (ట్విట్టర్) వేదికగా అభిమానులతో చిట్ చాట్ నిర్వహించారు. ఈ క్రమంలో అభిమానులు వేసిన పలు ప్రశ్నలకు కీర్తి సురేశ్ ఆసక్తికరంగా జవాబులు ఇచ్చారు.ఓ ప్రశ్నకు కీర్తి సురేశ్ ఇచ్చిన సమాధానం అభిమానులను ఆకట్టుకోవడమే కాక చాలా మందికి స్ఫూర్తిని ఇచ్చేదిగా ఉందనే టాక్ వినబడుతోంది. ఇంతకూ అదేమిటంటే .. విమర్శలు, ప్రతికూల పరిస్థితులపై ఆమె సమాధానం ఇస్తూ మంచిని మాత్రమే తీసుకుని చెడ్డ విషయాలను ఎప్పటికప్పుడు విడిచిపెట్టాలని అన్నారు. సహజంగా సినీ ఇండస్ట్రీలో నటీ నటులపై విమర్శలు వస్తూ ఉంటాయి. దీనిపై కీర్తి సురేశ్ స్పోర్టివ్ గా ఇచ్చిన జవాబు అభిమానులను ఆకట్టుకుంది. ఇకపోతే.. తన పేరును వెండితెరపై తొలిసారిగా చూసిన క్షణాలను ఎప్పటికీ మర్చిపోలేను అని చెప్పుకొచ్చారు. టీమ్ చూపిన ప్రేమ తనకు రఘుతాత విషయంలో బాగా నచ్చిందని అన్నారు.

నటుడు వరుణ్ ధావన్ ను లవర్ బాయ్ గా అభివర్ణించారు కీర్తి సురేశ్. రఘుతాతలో పెళ్లి సన్నివేశం ఇష్టమైనదిగా పేర్కొన్నారు. తమిళ్ లో రివాల్వర్ రీటా అనే కొత్త సినిమాలో నటిస్తున్నట్లుగా చెప్పారు. బేబీ జాన్ తో బాలీవుడ్ లోకి అడుగుపెడుతున్నానని చెప్పిన కీర్తి .. తన స్నేహితుడు అట్లీ సినిమా తేరీకి అది రీమేక్ అని తెలిపారు. కాలీస్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా క్రిస్మస్ కానుకగా విడుదల కానుందని చెప్పారు. తనకు ఇష్టమైన సినిమాల్లో రెమో ఒకటని, అలాంటి స్క్రిప్ట్ కోసం వేచి చూస్తున్నానని అన్నారు. అనుష్క శెట్టి చాలా మంచి వ్యక్తి అని కితాబునిస్తూ తనను స్వీటీ అనే పిలుస్తానని కీర్తి సురేశ్ చెప్పుకొచ్చారు.

# జాతీయ ఉత్తమ తెలుగు చిత్రంగా కార్తికేయ-2

## 70వ జాతీయ చలనచిత్ర పురస్కారాల ప్రకటన

## ఉత్తమ జాతీయ నటుడిగా రిషబ్ శెట్టి ,ఉత్తమ నటిగా నిత్య మీనన్






70వ జాతీయ చలనచిత్ర పురస్కారాలను కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. జాతీయ ఉత్తమ నటుడు పురస్కారం రిషబ్ శెట్టి (కాంతార - కన్నడ), ఉత్తమ నటి పురస్కారం నిత్య మీనన్ (తిరుచిత్రంబళం - తమిళం), మానసి పరేఖ్ (కచ్ ఎక్స్ ప్రెస్ - గుజరాతీ)ని వరించాయి. ఉత్తమ ప్రాంతీయ తెలుగు చిత్రంగా 'కార్తికేయ-2' ఎంపికయింది. 2022 డిసెంబర్ 31 నాటికి సెన్సార్ అయిన చిత్రాలకు ఈ అవార్డులను ప్రకటించారు. నిఖిల్ హీరోగా 2014లో వచ్చిన కార్తికేయ చిత్రం ఎంత పెద్ద హిట్టయిందో అందరికీ తెలిసిందే. దానికి సీక్వెల్ గా 2022లో వచ్చిన కార్తికేయ-2 చిత్రం బాక్సాఫీసు వద్ద కలెక్షన్ల దుమ్ము దులిపింది. నిఖిల్, దర్శకుడు చందూ మొండేటి కలయికలో వచ్చిన ఈ చిత్రం ఇప్పుడు జాతీయ స్థాయిలో గుర్తింపు దక్కించుకుంది. ఇందులో అనుపమ పరమేశ్వరన్, అనుపమ్ ఖేర్, ఆదిత్య మీనన్ ఇతర పాత్రలు పోషించారు.

# దేవర గ్లింప్స్.. ఇది భైరా వేట!




బాలీవుడ్ స్టార్ యాక్టర్ సైఫ్ అలీ ఖాన్ దేవర సినిమాలో పవర్ఫుల్ పాత్రలో కనిపించబోతున్నాడు అని ముందుగానే దర్శకుడు ఒక క్లారిటీ ఇచ్చాడు. అంతేకాకుండా ఫస్ట్ లుక్ పోస్టర్ లో కూడా సైఫ్ క్యారెక్టర్ నెవర్ బిఫోర్ అనేలా ఉండబోతున్నట్లుగా హైలెట్ చేశారు. దీంతో ఈ సినిమాపై బాలీవుడ్ ఇండస్ట్రీలో కూడా అంచనాలు గట్టిగానే పెరుగుతూ ఉన్నాయి. జూనియర్ ఎన్టీఆర్ క్యారెక్టర్ ను హైలెట్ చేస్తూ ఇప్పటికే ఒక పవర్ఫుల్ సాంగ్ రిలీజ్ చేశారు. ఇక అంతటి హీరోను ఎదుర్కోవాలి అంటే విలన్ కూడా చాలా పవర్ఫుల్ గా ఉండాలి. ఇక ఇప్పుడు రిలీజ్ చేసిన దేవర గ్లింప్స్ ను చూస్తుంటే సైఫ్ అలీ ఖాన్ భైరా పాత్ర కూడా చాలా కఠినంగా ఉండబోతున్నట్లుగా అర్థమవుతుంది. నేడు సైఫ్ పుట్టినరోజు సందర్భంగా ఈ అప్డేట్ ఇచ్చారు. అతని చూపుల్లోనే ఒక సైకోతనం కనిపిస్తోంది. ఒక తెలియని ప్రపంచంలోకి దర్శకుడు కొరటాల శివ ఆడియన్స్ ను తీసుకువెళ్లబోతున్నట్లుగా ఈ టీజర్ చూస్తేనే అర్థమవుతుంది. ఇక భైరా క్యారెక్టర్ తన సామ్రాజ్యాన్ని కాపాడుకోవడమే కాకుండా మరొక సామ్రాజ్యంపై కూడా కన్నేస్తాడు అని అర్థమవుతుంది. ఇక అతను ఎదుర్కోవడానికి దేవర ఏ విధంగా అడుగులు వేశాడు అనేది సినిమాలో మరొక మేజర్ ఎలిమెంట్ గా కనిపించబోతున్నట్లు తెలుస్తోంది. భైరా వేట మొదలుపెడితే మామూలుగా ఉండదు అనేలా టీజర్ లో హైలైట్ చేశారు. భైరా క్యారెక్టర్ చాలా ఎలిమెంట్స్ ఉండనున్నట్లు తెలుస్తోంది. అతను భయపెట్టడం ఖాయమని కూడా అనిపిస్తోంది. ఈ క్యారెక్టర్ ను దేవర ఏ విధంగా ఎదుర్కొంటాడు అనేది సినిమాలో చూడాలి అనే ఆసక్తి కలుగుతోంది. ఇక ఈ సినిమాల్లో జాన్వీ కపూర్ హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెలిసిందే. ఆమె తంగా అనే క్యారెక్టర్ లో కనిపించబోతోంది. రీసెంట్ గా వచ్చిన ఒక రొమాంటిక్ సాంగ్ కూడా బాలీవుడ్ లో మంచి హైప్ క్రియేట్ చేసింది. ఇక ఇప్పుడు సైఫ్ అలీ ఖాన్ టీజర్ కూడా దేవర సినిమాకు నార్త్ స్టేట్స్ లో హైప్ పెంచే అవకాశం ఉంది. ఈ సినిమాను ఈ ఏడాది సెప్టెంబర్ లో విడుదల చేయడానికి సిద్ధమవుతున్న విషయం తెలిసిందే. ఇప్పటికే సినిమా షూటింగ్ దాదాపు ఫినిష్ అయిపోయింది. ఇక పోస్ట్ ప్రొడక్షన్ పనులను వీలైనంత త్వరగా ఫినిష్ చేసి రెగ్యులర్ ప్రమోషన్ స్టార్ట్ చేయాలని అనుకుంటున్నారు

# ఫస్ట్ లుక్: బ్రహ్మా ఆనందం ఎక్కడా తగ్గేదేలే




బ్రహ్మీ అంటే మహదానందం. ఆయనను చూస్తేనే అందరికీ ఆనందం. అభిమానులకు ఎనలేని ఆనందాన్నిచ్చే మేటి నటుడు. అతడిపై ఫ్యాన్స్ కు అంతులేని ప్రేమాభిమానాలు. 1987లో అహనా పెళ్లంట సినిమాతో వెండితెరకు పరిచయం అయిన బ్రహ్మానందం ఆ తర్వాత ఇంతింతై అన్న చందంగా ఎదిగి, నేడు ఇంతటి సంచలనంగా మారతాడని ఎవరూ ఊహించి ఉండరు. బ్రహ్మానందం ఏజ్ లెస్ స్టార్ అనడానికి తాజాగా విడుదలైన ఈ పోస్టర్ ఒక ఎగ్జాంపుల్. డా.బ్రహ్మానందం నటించిన తదుపరి చిత్రం బ్రహ్మ ఆనందం త్వరలో విడుదలకు రానుంది. ఈ చిత్రంలో బ్రహ్మీతో పాటు ఆయన కుమారుడు రాజా గౌతమ్ కూడా నటించారు. ఆసక్తికరంగా ఆ ఇద్దరూ తాత మనవళ్లుగా కనిపిస్తారు. చక్కని వ్యంగ్యం చతురత, కామెడీ ఇవన్నీ ఈ పాత్రల్లో కనిపిస్తాయి. బ్రహ్మానందం ఫస్ట్ లుక్ కొద్దిసేపటి క్రితం విడుదలైంది. ఆయనలో కామిక్ టైమింగ్ ఎక్కడా మిస్ కాలేదు. ఈ పోస్టర్ లో బ్రహ్మీ ఎంతో ట్రెడిషనల్ గా పంచెకట్టులో కనిపించారు. సంక్రాంతి అల్లుడులా జెరీ అంచు సిల్కు చొక్కా తొడుక్కుని షేడ్స్ ధరించి ఎంతో స్టైలిష్ గా కనిపించాడు. తెల్ల పంచె గోల్డ్ చొక్కా అద్భుతంగా కుదిరాయి. ఫస్ట్ లుక్ పోస్టర్‌లో అతను ఇంట్లోకి రాజాలా ప్రవేశిస్తున్నట్టు కనిపిస్తోంది. మరోసారి బ్రహ్మీలోని కామిక్ కోణాన్ని ప్రేక్షకులు చూడబోతున్నారు. పోస్టర్ ఆసక్తిని పెంచింది. ఈ సినిమా ఫస్ట్ గ్లింప్స్ ఆగస్ట్ 19న విడుదల కానుంది. ఆర్‌వీఎస్ నిఖిల్ దర్శకత్వంలో స్వధర్మ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై రాహుల్ యాదవ్ నక్కా ఈ చిత్రాన్ని నిర్మించారు. ప్రియా వడ్లమాని, ఐశ్వర్య హొలక్కల్ కథానాయికలు. వెన్నెల కిషోర్ కీలక పాత్రలో కనిపించనున్నారు.

# సుజిత్ తో పాన్ ఇండియా మూవీ క్లారిటీ ఇచ్చిన నాని



నాచురల్ స్టార్ నాని ఆగస్టు 29 సరిపోదా శనివారం సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. వివేక్ ఆత్రేయ దర్శకత్వంలో రెడీ అవుతున్న ఈ సినిమా ట్రైలర్ రీసెంట్ గా వచ్చింది. ట్రైలర్ కి పబ్లిక్ నుంచి మంచి పాజిటివ్ రెస్పాన్స్ రావడం విశేషం. మొదటి మూడు సినిమాలు క్లాస్ కంటెంట్ తో చేసిన వివేక్ ఆత్రేయ సరిపోదా శనివారం సినిమాని మాత్రం కంప్లీట్ మాస్ యాక్షన్ చిత్రంగా తెరకెక్కించారు. సినిమాలో నాచురల్ స్టార్ నాని క్యారెక్టరైజేషన్ కూడా చాలా కొత్తగా ఉండబోతుందని తెలుస్తోంది.

అదిరిపోయే మాస్ ఎలివేషన్ ఎలిమెంట్స్ ఈ సినిమాలో పుష్కలంగా ఉంటాయని ట్రైలర్ బట్టి అర్థమవుతోంది. ఎస్ జె సూర్య ఈ చిత్రంలో ప్రతినాయకుడిగా కనిపించబోతున్నాడు. ఆయన క్యారెక్టర్ కూడా చాలా వైలెంట్ గా డిజైన్ చేసినట్లు తెలుస్తోంది. నాని, ఎస్ జె సూర్య మధ్య పోరు ప్రేక్షకుల్ని ఎంగేజ్ చేయడం గ్యారెంటీ అని చిత్ర యూనిట్ బలంగా నమ్ముతోంది. జేక్స్ బిజోయ్ సంగీతం కూడా ఈ సినిమాకి ప్రత్యేక ఆకర్షణగా ఉంటుందని ట్రైలర్ లోనే స్పష్టమైంది. గత ఏడాది దసరా, హాయ్ నాన్న సినిమాలతో నాని ప్రేక్షకుల ముందుకి వచ్చి సక్సెస్ అందుకున్నారు.

సరిపోదా శనివారంతో హ్యాట్రిక్ హిట్ ని అందుకుంటారని ఆయన అభిమానులు కూడా భావిస్తున్నారు. ఇదిలా ఉంటే నాని లైనప్ లో మరో మూడు సినిమాలు ఉన్నాయి. సుజిత్ దర్శకత్వంలో నాని మాఫియా బ్యాక్ డ్రాప్ కథాంశంతో మూవీ చేయబోతున్న సంగతి తెలిసిందే. గతంలో ఈ సినిమా ఆగిపోయిందనే ప్రచారం నడిచింది. ఓవర్ బడ్జెట్ కారణంగా ఈ సినిమా క్యాన్సిల్ అయినట్లు టాక్ తెరపైకి వచ్చింది. అయితే అందులో ఎలాంటి వాస్తవం లేదంట. నాని ప్రస్తుతం సరిపోదా శనివారం మూవీ ప్రమోషన్స్ లో భాగంగా ఇంటర్వ్యూలు ఇస్తున్నాడు.ఈ సందర్భంగా సుజిత్ తో చేయబోయే సినిమాపై క్లారిటీ ఇచ్చాడు. ఆ మూవీ కచ్చితంగా ఉంటుందని చెప్పారు. సుజిత్ తో చేయబోయే సినిమా చాలా పెద్ద ప్రాజెక్ట్ అని నాని తెలిపాడు. ఆ చిత్రంలో సుజిత్ తనని చాలా కొత్తగా, మోస్ట్ వైలెంట్ మెన్ గా చూపించబోతున్నాడని నాని చెప్పుకొచ్చాడు. కచ్చితంగా తన కెరియర్ లో సుజిత్ సినిమా చాలా స్పెషల్ అవుతుందని అన్నారు. హైవోల్టేజ్ యాక్షన్ బ్యాక్ డ్రాప్ కథాంశంతో ఈ మూవీ ఉంటుందని నాని ఇంటర్వ్యూలో క్లారిటీ ఇచ్చారు.డివివి దానయ్య నిర్మించనున్న ఈ సినిమాని నాని వచ్చే ఏడాదిలో మొదలెట్టే అవకాశం ఉందంట. సరిపోదా శనివారం తర్వాత శ్రీకాంత్ ఓదేల దర్శకత్వంలో మూవీ స్టార్ట్ కాబోతున్నట్లు తెలుస్తోంది. దీని తర్వాత సుజిత్ మూవీ సెట్స్ పైకి వెళ్లే ఛాన్స్ ఉందంట. మరో వైపు శైలేష్ కొలను దర్శకత్వంలో హిట్ 3 సినిమాని నాని చేయాల్సి ఉంది. అయితే దానిని సుజిత్ మూవీ కంటే ముందుగా స్టార్ట్ చేస్తాడా లేదంటే తరువాత ఉంటుందా అనేది తెలియాల్సి ఉంది.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers,
H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613